జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 20 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 134 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , దక్షిణాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:01 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

**మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ సంఘాలు**

న్యూఢిల్లీ,జూలై19(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా

మిగతా1 2లో..

## టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు

**నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి**

తిరుపతి,జూలై19(ప్రజాజ్యోతి): నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

మిగతా 2లో..



# 2026 నాటికి కాజీపేటలో రైల్వేకోచ్‌ల ఉత్పత్తి

### 750 కోట్లతో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
### శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
### వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
### పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి

హనుమకొండ,జూలై19(ప్రజాజ్యోతి): ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి శ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

మిగతా 2 లో..

# అభివృద్ధివైపు బాటలు

## హామీల అమలుతో రేవంత్ సత్తా

### పథకాలను గట్టెక్కించే యత్నం
### సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం
### హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు






ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు.

హైదరాబాద్,జూలై18(ప్రజాజ్యోతి): రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్ల తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి.

మిగతా 2 లో..

# కులగణనతో బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం

### తెలంగాణ మెగా హెల్త్‌చెకప్‌గా సీఎం అభివర్ణన
### ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడు తుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ– ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ–.. కొత్త పాలసీలతో పాటు– ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో

మిగతా 2 లో..

## హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో

మిగతా 12 లో..



## పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కేటీఆర్

**కేటీఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం**
**మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు**

హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని

మిగతా 2 లో..

## పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు?

**ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం**
**రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం**

హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్

మిగతా 2 లో..

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

### రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు
### నైరుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే – టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.



# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

### ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ– సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ– సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న

మిగతా 2 లో..

# సంపాదకీయం

## మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తున్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్ల హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలిసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది. ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగిస్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటుంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

## పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు?

మొదటిపేజీ తరువాయి..

మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్ప పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

మొదటిపేజీ తరువాయి..

రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వేకోచ్‌ల ఉత్పత్తి



మొదటిపేజీ తరువాయి..

పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు.



నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# కులగణనతో బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే




కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ చైర్మన్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది.రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

### గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం

నాగార్జునసాగర్,జూలై19(ప్రజాజ్యోతి): తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కన్స్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

మొదటిపేజీ తరువాయి..

బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఎ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

## టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

(క్వాలిటీ- కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

## పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్దుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ-ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ-ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ-ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ-ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ-ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది.

# అత్యవసర సేవల కోసం డయల్ 100 అవగాహన కార్యక్రమం

- దయల్ 100 వాహనాలకు జిపిఎస్ పరికరాల సదుపాయం
- వేగవంతంగా ప్రజాసేవలు - బజార్ హత్నూర్ మండల్ పోలీస్



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 19 జూలై :** ప్రజలకు అత్యవసర సేవలు వేగవంతం అయ్యేందుకు ఇకపై డయల్ 100 వాహనాలకు జిపిఎస్ పరకలాలను అమర్చారు ఈ ఆధునిక టెక్నాలజీ సహాయంతో ఘటన స్థలానికి పోలీసులు వేగంగా చేరుకుంటారని వాహనాల గమ్య స్థితిగతుల వంటి సమాచారం సరైన టైంలో జిల్లా కంట్రోల్ రూమ్ అందుబాటులోకి వస్తుందని వివరించారు. బజార్ హత్నూర్ మండల పోలీస్ ఆధ్వర్యంలో జిల్లాలో సమర్థవంతమైన పోలీస్ పలు సమస్యల నిర్వహణలో రకరకాల సేవలు అందిస్తున్న తరుణంలో మరొక కొత్త పుంతలో 100 డైల్ వాహన సేవలు మరింత వేగవంతం కావడం దృశ్య పోలీసుల్ని ప్రశంసిస్తున్నారు నిజమైన సంఘటనలకే 100 డైల్ వాడుకొని ప్రజలు తమ అపాయలు అత్యవసర పరిస్థితులలో 100 నంబర్‌కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందించి తగిన సాయం పొందాలి. రహదారి ప్రమాదం గానీ అగ్ని ప్రమాదం గానీ ఎటువంటి ప్రమాదం జరిగిన 100 నంబర్ కి కాల్ చేయగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాహన చోధకులు. మహిళలు పాల్గొన్నారు.

# 21న బంద్‌కు తుడుం దెబ్బ పిలుపు

- జీవో నంబర్ 49 రద్దు చేయాలి
- కొమురం భీం జిల్లాలో టైగర్ జోన్ పేరిట జరిగే దానిని నిరసిస్తూ బంద్కు పిలుపు



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 19 జూలై :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి జెల్కె పాండురంగ్ ఆధ్వర్యంలో. జీవో నెంబర్ 49 రద్దు చేయాలని కోరుతూ తుడుం దెబ్బ తరుపున ఈ నెల 21న బంద్ కు పిలుపు ఇచ్చింది. ఈ మేరకు బంద్ విజయ వంతం చేయాలని బజారత్నూర్ తుడుం దెబ్బ గిరిజన నాయకులు శనివారం రోజు కోరారు. 49జి ఓ ద్వారా 349 గిరిజన గ్రామాలను ఖాళీచేయిస్తున్నారరని, ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాలో టైగర్ జోన్ పేరిట జరిగే దానిని నిరసిస్తూ బంద్కు పిలుపు ఇచ్చినట్లు రాష్ట్ర కార్యదర్శి, జల్కే పాండురంగ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉయిక సుదర్శన్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రమేష్, మండల, ప్రెసిడెంట్ పెద్ది సంతోష్లు పాల్గొన్నారు.

# బీర్ నంది హై స్కూల్ 6 గురు పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

- బస్సు సౌకర్యం లెక 5 కిలోమీటర్లు నడిచి వస్తున్న విద్యార్థులు



**ఖానాపూర్ జూలై 19(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ బీర్ నంది పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులకు సైకిల్లు శనివారం దాతలు పంపిణీ చేశారు బస్సు సౌకర్యం లేక రోజు ఐదు కిలోమీటర్లు రానుపోను పది కిలోమీటర్లు నడిచి వస్తున్న విద్యార్థుల బాధల్ని గుర్తెరిగిన దాతలు పాఠశాలలో తుమ్మ గూడెం ఇప్పమాడ కుసుంపూర్ల నుండి వచ్చు విద్యార్థులకు బస్సు సౌకర్యం లేనందున ఈ పరిస్థితిని గమనించి ఆరుగురు విద్యార్థులకు బిర్నంది గ్రామానికి చెందిన న్యాయవాది సాగి చంద్రహాస్ రావు గుండేటి గణేష్ కమ్మల ప్రకాష్ లు సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది. ఆరుగురు విద్యార్థులు తుమ్మ గూడెం నైతం లక్ష్మి నైతం అర్చన నైతం లక్ష్మి కనక లచ్చు, ఇప్పమాడకు చెందిన పెంద్రం శిరీష కుసుంపూర్ కు చెందిన నైతం మానస లకు అందజేశారు. పది కిలోమీటర్లు అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నందున ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు దాతల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా ఈ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సాగి సువర్ణ లక్ష్మణరావు వీడీసీ అధ్యక్షులు శ్రీనివాస్ జెడ్ పి హెచ్ ఎస్ పాత ఎల్లాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి జడ్పిహెచ్ఎస్ బీర్ నంది ప్రధానోపాధ్యాయులు జి ఎల్ వి ప్రసాద్ పి ఆర్ టి యు మాజీ అధ్యక్షులు ఏనుగు అశోక్ రెడ్డి ఉపాధ్యాయ బృందం ప్రకాష్ నారాయణ రాఘవేందర్ వనజ ఏఏపిసి చైర్మన్ మునీసుల నీల టిఎస్ హెచ్ఎం రవీందర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి ఎల్ వి ప్రసాద్ పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన దాతలు ప్రకాష్ గణేష్ చంద్రాహస్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆషాడం గోరింటాకు సంబురం



**బోథ్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం ఆషాడం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ పండుగ ప్రత్యేకతను గూర్చి తెలియజేస్తూ అమ్మవారికి ఈ మాసం ప్రత్యేకమని, అలాగే బోనాల పండుగ తో పాటు ఆడపడుచులు విద్యార్థినిలు అందరూ ఒకచోట చేరి సంబరంగా సహజ సిద్ధమైన గోరింటాకు నూరి చేతి నిండ పెట్టుకొని గోరింటాకు సంబరాన్ని ఆడపడుచులు అందరూ ఒకచోట చేరి జరుపుకోవడం చాలా మంచి విషయమని పేర్కొన్నారు. ఈ గోరింటాకు ప్రకృతి నుంచి సహజంగా లభించేది పాదాలకు చేతులకు పెట్టుకుంటే వేడిని, ఫంగల్ ఇన్ఫెక్షన్ ను తగ్గించి, తలకు పెట్టుకుంటే వెంట్రుకలు బాగా పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈ పండుగ ప్రత్యేకతను వివరిస్తూ విద్యార్థులందరికీ గోరింటాకు పెట్టించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# రైతు వేదికలో పెద్దసారు లేదు... ఏఇఓ సారు ఉన్న ఏవిధంగా?

రైతువేదిక కార్యాలయంలో అధికారుల ఇష్టారాజ్యంగా



**వాంకిడి, జులై 19 (ప్రజా జ్యోతి) :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కేంద్రంలోని రైతు వేదికలో కొందరు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.దొడ్డిగూడ గ్రామానికి చెందిన భీంరావుకి ఎరువులు ఇవ్వ పో అంటూ ఏం చేస్తావో చేసుకో అంటూ అవమానించారని ఆయన ఆరోపించారు. ఏ ఇ ఓ శంకర్ అనే ఉద్యోగి కొన్ని రోజులుగా ఇలానే వ్యవహారాలు చేస్తూ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారికి ఫోన్ చేసి వివరాలు కోరిన ఆయన సైతం కార్యాలయంలో లేనని ఫోన్ కట్ చేయడం విడ్డురం అని రైతులు వాపోతున్నారు. దీనిపై పలువురు జర్నలిస్టులు రైతు వేదిక కార్యాలయనికి వచ్చి స్థానిక ఉన్నటువంటి ఉద్యోగి ఏ ఇ ఓ ని అడగగా బాబు ఎవరండి అంటూ సమాధానం చెప్పడం విడ్డురం, దీంతో సామాన్య ప్రజలు నెలలుగా రైతు వేదిక, సహకార సంఘం కార్యాలయల చుట్టుపక్కల తిరిగిన సామాన్యులకు ఎరువులు ఇవ్వడం లేదని తరచుగా ఆరోపణలు వస్తున్నా. వ్యవసాయ శాఖ అధికారి మౌనరతంలో ఉండటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో రైతులతో కూడా సిబ్బంది, అధికారులు దురుసు ప్రవర్తన శైలి తలెత్తిన మౌనం ఎందుకో అని చర్చనీయాంశంగా మారింది. దీనిపై మరో రైతు సైతం వాపోయారు. మధ్యలో దళారులు ఉంటే యూరియా దొరుకుతుందని,ఆరోపించారు సామాన్యులకు మాత్రం యూరియా నెలలుగా కార్యాలయం చుట్టుపక్కల తిరిగిన యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో ఏ డి ఓ శ్రీనివాస్ రావు దృష్టికి తీసుకెళ్లిన ఆయనకు సైతం వీరు ఇక్కడ వినకుండా విధులు ఇష్టానుసారంగా మాట్లాడు తొండడం చర్చ నిమిషం పై అధికారులను మాటలతో నానా బెదుతూ.. అదేం లేదు సారు. అంటూ తప్పించుకుని. చాకచక్యంగా పైస్థాయి అధికారులను వీరు తప్పుదోవ పట్టిస్తున్నా వీరిపై చర్యలు తీసుకునే నాధుడే లేదా అంటూ సామాన్యులు గగ్గోలు పడుతున్నారు. ఇకపై వీరు ఏ అధికారులకు వింటారు సామాన్యులకు న్యాయం జరుగుతుందా.. లేదా అని ఆందోళన చెందుతున్నారు.

# గ్రామాలను భూమిని అడవిని నీటిని కార్పొరేట్లకు అప్పచెప్పే కుట్రే జీ.ఓ.నెంబర్ 49

- టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఫారెస్ట్ ను రద్దు చేయాలి
- కరపత్రాల విడుదల
- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 19 ప్రజా జ్యోతి :** ఆదివాసిలను ఇతర పేదలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేసే జీ.ఓ నెంబర్ 49 ని 2025 మే 30న కేంద్ర సర్కార్ కు తలవంచి రాష్ట్ర సర్కార్ తీసుకు వచ్చింది, ఈ జీఓ అమలయితే కుమురం భీమ్ జిల్లాలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుంది వెంటనే ఈ జీఓ 49 ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తు మండలంలోని లింబుగూడ,భీమ్ గూడ గ్రామంలో కరపత్రాల విడుదల సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం.జలపతి మాట్లాడుతూ జీఓ 49 తడోబా అందేరి రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్ ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ నెంబర్ 49కి కుమురం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ను రద్దు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున జిల్లాలో గ్రామ సభలు నిర్వహించ కుండా స్థానిక గిరిజనుల ప్రజాభిప్రాయం తీసుకోకుండా పీసా చట్టం అమలు చేయకుండా జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి పాలించే రాష్ట్రాలలో అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు పులుల సంరక్షణ అడవుల సంరక్షణ పేరుతో ఖాళీ చేయించి ప్రభుత్వ అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పుచెప్పి ఆదివాసులను ఇతర పేదలను అడవులకి ఊరికి భూమికి దూరం చేయాలనే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయి దానికి నిదర్శనమే జీఓ నెంబర్ 49 తీసుకురావడం, దీన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది ఆదివాసులను నిరుపేద ప్రజలను కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున శాంతివంత ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జాడి.తిరుపతి.ఆత్రం దేవరావు సీడం జైతు ఆత్రం మారు ఆత్రం లక్ష్మణ్,భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రజల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి

- సీసీటీవీ ఆధునికీకరణ-నిర్మల్ కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం - ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 19, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సీసీటీవీ నెట్ వర్క్ ను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల పోలీసు సిబ్బంది తో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను సమగ్రంగా సేకరించి, కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు అనుసంధానం చేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్లూ కోల్ట్‌లు, పెట్రో కార్లు, కమ్యూనిటీ కాంటాక్ట్ కెమెరాలు మరియు “నేను సైతం” ప్రోగ్రాం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సమాచారాన్ని ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బంది భౌతికంగా పరిశీలించి, 10 రోజుల్లోగా అప్‌డేట్ చేయనున్నారు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కెమెరాలకు నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆలయాలు, మసీదులు, బస్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాలు, పాఠశాలలు, వంటి కీలక ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ఉన్న కెమెరాలను నిర్మల్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా భద్రతా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రజల భద్రత, నేర నివారణ, మరియు పబ్లిక్ మానిటరింగ్ లో ఇది ఒక ముందడుగు అని పేర్కొన్నారు. అంతే కాకుండా,బ్లూ కోల్ట్‌లు మరియు పెట్రో కారు సిబ్బంది ప్రజల రక్షణ కోసం నిరంతరం కార్యచరణలో ఉండటం అభినందనీయం అన్నారు. వారు చేస్తున్న సేవలు, సీసీ కెమెరాల ఆధునికీకరణ కార్యక్రమంలో వారి భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, సిబ్బందిని ఆదేశించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 19, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని మామడ మండలం కొరటికల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు స్వయంగా భోజనం వడ్డించారు. తర్వాత చిన్నారులతో కలిసి కూర్చొని ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం తిన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నీరు పోసిన కలెక్టర్, ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి బోజనం చేస్తున్నా తహసీల్దార్....



**బేజ్జూర్ జూలై 19 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటాలమనేపల్లి ఆశ్రమ పాఠశాలను శనివారం తహసీల్దార్ రాంమెహన్ తనిఖి చేశారు. మెనుప్రకారం బోజనం అందించాలి. మెరుగైనవిద్యాను అందించాలి. ఉపాధ్యాయులకు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పాలను సరఫరా చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 19 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల విజయ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నుండి నాణ్యమైన పాలను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని విజయ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ను సందర్శించి యూనిట్‌లో బల్క్ మిల్క్ కూలింగ్ యంత్రాలను పాలను శుద్ధి చేసే యంత్రాలను పరిశీలించి పాలు సేకరించడం సరఫరా చేస్తున్న వివరాలను తెలుస్తున్నారు. సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పాడి పరిశ్రమ సహకార సమాఖ్య, విజయ పాల డెయిరీ ఆధ్వర్యంలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలకు పాలను సరఫరా చేయడం జరుగుతుందని విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన పాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే పాలు పూర్తి పోషకాలతో నాణ్యంగా ఉండాలని తెలిపారు కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ నవీన్ సరఫరాదారులు నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 49 రద్దు కోసం ఏజెన్సీ బంద్‌కు సిపిఎం పార్టీ మద్దతు



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 19 ప్రజా జ్యోతి :** ఆదివాసులకు ఉరితాడుగా మారిన జీవో 49 నీ రద్దు చేయాలని కోరుతూ తేదీ నెల 21న ఆదివాసీ సంఘాలు తలపెట్టిన ఏజెన్సీ బంద్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న ఒక ప్రకటనలో తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం కనుసైగతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49 నీ వెంటనే రద్దు చేయాలనీ కోరారు. కుమురం భీమ్ కన్జర్ వేషన్ కారిడార్ పేరిట ఆసిఫాబాద్ జిల్లాలో 339 గ్రామాల ఆదివాసీ ప్రజలు తమ ఊరికి, భూములకు దూరం అయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగంగా పన్నాయి. రాజ్యాంగంలో లోని 5వ సెడ్యూల్ మరియు 1/70 పీసా చట్టాలను ఉల్లంగిస్తూ ఈ జీవోను ఇచ్చారు అని మండిపడ్డారు. ఆదివాసులను తరిమి వేశాక తదనంతరం అడవిని, అడవిలోని ఖనిజ, సహాజ వనరులను అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగమే టైగర్ కారిడార్ అని అన్నారు అడవినే నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసుల పట్ల ఇంతటి కఠిన నిర్ణయం సహించరానిదనీ,ఆదివాసుల మనుగడ కోసం జరుగుతున్న జిల్లా బంద్ లో ఆదివాసులకు మద్దతుగా పార్టీ శ్రేణులు జిల్లా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం సిర్పూర్ నియోజక వర్గ ఇన్చార్జి ముంజం ఆనంద్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సాయికృష్ణ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా విజయవంతం చేయండి






**వాంకిడి, జులై 19 (ప్రజాజ్యోతి) :** బిహార్ రాష్ట్రంలోని మహా బోధి మహా విహార్ భారతీయ బౌద్ధులకు అప్ప చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25, 26 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ మైదానంలో నిర్వహించే మా ధర్నాలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్ లు కోరారు. మహ బోధి మహ విహార్ నిర్వహణ బాధ్యతలు బ్రాహ్మణుల ను తొలగించి బౌద్ధులకు అప్పజెపాలని గత నాలుగు నెలల నుండి శాంతియుత ఆందోళన బుద్ధగయాలో నిర్వహిస్తున్న స్థానిక ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని దేశ రాజధానికి మార్చినట్టు జాతీయ బౌద్ధ భిక్షుల సంఘం ప్రకటించిందని ఈ కార్యక్రమానికి జిల్లా బౌద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడానికి ఢిల్లీ తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు కొయ్యాల మహేష్, రమాబాయి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు లక్ష్మీబా యి జాడే, అంబేద్కర్ సంఘం నాయకులు భీమ్ రావు చునార్కర్, నూతన్ ప్రసాద్,దిలీప్, జాడే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గొడవపడ్డ వ్యక్తుల్ని తాసిల్దార్‌కు బైండోవర్,ఎస్సై రాహుల్ గైక్వాడ్



**ఖానాపూర్ జూలై 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో శుక్రవారం రాత్రి స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో డబ్బులపై గొడవ పడుతున్న వ్యక్తుల ప్రవర్తన సరిగా లేకపోవడంతో అదుపులోకి తీసుకొని శనివారం స్థానిక తహసిల్దార్ సుజాత సమక్షంలో బైండోవర్ చేసినట్లు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపారు ఇందులో ఫిరోజ్ ఖాన్ షేక్ ఇర్ఫాన్ సయ్యద్ నజీర్ సయ్యద్ బాబు తదితరులు గొడవ పడ్డారని ఈ మేరకు భవిష్యత్తులో గొడవలకు దూరంగా ఉండేందుకు బైండోవర్ చేశామన్నారు

# అలంపూర్ హాస్పిటల్ త్వరలోనే రి ఓపెనింగ్

- అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు త్వరలోనే వైద్యం
-అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుంది
- అలంపూర్ చౌరస్తా హాస్పిటల్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:** జోగులాంబ గద్వాల జిల్లా లోని అలంపూర్ చౌరస్తా వంద పడకల ఆసుపత్రిని శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ,సంపత్ కుమార్ సందర్శించడం జరిగింది. అక్కడికి ఆసుపత్రి సిబ్బంది వైద్యులతో చర్చించడం జరిగింది. వెంటనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రాతిపదికన ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ,బిఆర్ఎస్ పరిపాలనలో ఎలక్షన్ల కోసం ఒక పావుగా వాడుకున్న ఆసుపత్రి నేడు శిథిల వ్యవస్థకు చేరిందని ఎంతోమందికి వైద్య ఆరోగ్య సేవలందించాల్సిన ఆసుపత్రి ఇలా ఉ ఒడడం చాలా బాధాకరమని అన్నారు,ఆస్పత్రిలో అవసరమైన ఎక్విప్మెంట్ మరియు సిబ్బందిని వెంటనే నియమించాలని సంబంధిత మంత్రిగా దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అలంపూర్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు.నియోజకవర్గ ప్రజలందరికీ కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని సంపత్ కుమార్ తెలిపారు,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలంపూర్ నియోజకవర్గంలో చేసుకొనే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ వెంట ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ సయ్యద్,జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వినోద్ కుమార్, జోగులాంబ దేవాలయ కమిటీ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు పదాధికారులు ముఖ్య నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన
# మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 19 జులై (ప్రజా జ్యోతి)** నారాయణపేట నియోజకవర్గం దామరగిద్ద మండల అన్నాసాగర్ గ్రామానికి చెందిన బోయిని రాములుకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఇటీవల బోయినిరాములు అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆయన సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా 54 వేల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. శనివారం లబ్ధిదారునికి బి ఆర్ ఎస్ జిల్లా కేంద్రం దగ్గర చెక్కును అందజేశారు. చెక్కుల అందించడంలో అన్ని విధాలుగా సహకరించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి కు మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్ కు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ అధికారిపై రాజకీయ ఒత్తిడి సరికాదు
- జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు చిత్తశుద్ధి ఉంటే జిల్లాలో
ఆసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ భవనాన్ని పూర్తిచేయాలి
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 19:** గద్వాల జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో గద్వాల జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తున్న శ్యామ్ సుందర్ పై రాజకీయ నాయకుల నుండి ఒత్తిడి చేయడం సరికాదని బహుజన సమాజ్ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రభుత్వ అధికారులు దాడులకు, ఒత్తిడీలకు గురవుతున్నారని అన్నారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన మరుగుదొడ్లపై బిల్లులు పెట్టాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి శ్యాంసుందర్ పై జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఒత్తిడి తీసుకురావడం కరెక్ట్ అయినటువంటి పద్ధతి కాదు అదేవిధంగా గ్రంథాలయానికి వచ్చే పాఠకుల ముందు ప్రభుత్వ అధికారిని అవమానించడం అంటే ప్రభుత్వాన్ని అవమానించడమేనని అన్నారు,చేయని పనులకు బిల్లులు పెట్టాలని ఒత్తిడి చేయడమేమిటి బిల్లులు పెట్టకుంటే అధికారులపై దాడులు చేయడము భారతీయ సంస్కృతి కాదు.దళిత అధికారిపై లేనిపోని ఆరోపణలు చేయడం దుర్మార్గమైన చర్యని బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు కావాలని ప్రభుత్వ అధికారి పై నిందలు మోపడం, అవమానించడం మంచిది కాదు,గ్రంథాలయ చైర్మన్ కు చిత్తశుద్ధి ఉంటే జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ భవనాన్ని పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఒకే సామాజిక వర్గానికి చెందిన ఒత్తిడి ధనులకు గురవుతున్నారని అన్నారు.దళిత అధికారిని అవమానించడమే కాకుండా పాఠకుల ముందు పదజాలంతో దూషించిన జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ నీలి శ్రీనివాసులు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో చిన్న రాజు, రామకృష్ణ,ఏసన్న, సుజ్ఞానం తదితరులు పాల్గొన్నారు.

# కేజీవిపి హాస్టల్లో ఆత్మ హత్యలు చేసుకోవదు

- విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చైతన్య సంఘం





**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 19:** తెలంగాణలో కస్తూరిబారెసిడెన్షియల్ హాస్టల్లో వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు చైతన్య మహిళా సంఘం గద్వాల కమిటీ ఆధ్వర్యంలో కేటి దొడ్డి కేజీవీపీ హాస్టల్ ను సందర్శించడం జరిగింది.గద్వాల జిల్లా కార్యదర్శి రేవతి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. హాస్టల్లో ఈ మధ్యనే ఆత్మహత్య ప్రయత్నం చేసిన అమ్మాయి గురించి మాట్లాడుతూ ఇంకెవరు ఆ ప్రయత్నాలు చేయకూడదని ఏ సమస్య ఉన్న టీచర్స్ దృష్టికి తేవాలి, చాలామంది విద్యార్థులు అంత ఇప్పుడు వస్తున్న సినిమాల ప్రభావంతో ప్రేమలో పడవద్దని ఈ వయసులో ప్రేమ అనే ఆకర్షణకు లోను కాకుండా చదువుకొని ఒక ఉన్నత స్థాయికి ఎదిగే ప్రయత్నంలోనే ఉండాలని చెప్పడం జరిగింది. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కూలి పనులు చేస్తూ చదివిస్తున్నారని చదువుకొని ఉపాధి సంపాదించుకొని వారికి అండగా ఉండాలని సూచించడం జరిగింది. హాస్టల్లో ఏసమస్యలున్నా టీచర్స్ కి చెప్పలేకపోతే వాళ్లలో పేస్ లీటర్లు ఎన్నుకొని అందరూ కలిసి ఆసమస్యలను వినతిపత్రంగా రాసి ఇవ్వాలని సిఎంఎస్ సూచించింది.చదివే లక్ష్యంగా ఉండాలని ఇతర పుస్తకాలు కూడా చదువుతూ సామాజిక అవగాహనను కలిగి ఉండి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు జయమ్మ రేవతి సభ్యురాలు రాణి,వనపర్తి జిల్లా కన్వీనర్ అనిత, రాష్ట్ర కన్వీనర్ జ్యోతి కో కన్వీనర్ శ్రీదేవి హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ పద్మావతి పాల్గొన్నారు.

# దళిత ఆఫీసర్లపై వివక్ష చూపుతున్న గ్రంథాలయ చైర్మన్

- గ్రంథాలయ ఇంచార్జి సెక్రెటరీ శ్యామ్ సుందర్ ఆరోపణ - అడిషనల్ కలెక్టరుకు శ్యామ్ సుందర్ ఫిర్యాదు



**గద్వాల(ప్రజాజ్యోతి), జూలై 19:** దళిత ఆఫీసరునైన నాపై గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు వివక్ష చూపుతున్నారని గ్రంథాలయ ఇంచార్జి సెక్రెటరీ శ్యామ్ సుందర్ ఆరోపించారు. నీలి శ్రీనివాసులుపై చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కు శ్యామ్ సుందర్ వినతి పత్రం అందజేసిన అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ.. నేను నా విధులను సక్రమంగా నిర్వహిస్తున్నానని కావాలనే కొందరు వ్యక్తులు దళితుడినని నా పైన వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంచార్జి సెక్రెటరీగా పనికి రావని నాపై నిందలు మోపుతున్నారని, కానీ ఇక్కడ ఉన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు తన బాధ్యతలు ఏమి పట్టించుకోకుండా ఎప్పుడొస్తాడో ఎప్పుడుపోతాడో తెలియదు కానీ అక్కడ కేవలం నేను ఇంచార్జి సెక్రెటరీ ఉ న్న నామీదే ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గతంలో పనిచేసిన జిల్లా సెక్రటరీ పై కూడా ఈ విధమైన ఆరోపణలు, నిందలు మోపి ఈ జిల్లా నుండి పంపి వేయడంజరిగిందని గుర్తుచేశారు. గ్రంథాలయాన్ని సందర్శించే పాఠకులకు కావలసిన సౌకర్యాల విషయంలో ఇక్కడ పనిచేస్తున్న లైబ్రేరియన్ రామాంజనేయులు కూడా తనకు సంబంధం లేనట్టు ఏమీ పట్టనట్లుగా ఉంటూ బయటి వ్యక్తులతో కుమ్మకై పత్రికలలో ప్రకటనల ద్వారా జిల్లా ఇన్చార్జి సెక్రెటరీ అయినా నాపై అనవసరమైన ఆరోపణాలు చేస్తూ నన్ను అవమానపరుస్తున్నారని ఆవేదన చెందారు. దీనికి తోడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు కూడా వారితో కలిసి తప్పుడు మాటలు మాట్లాడుతూ నన్ను అవమాన పరుస్తున్నారని తెలిపారు. తద్వారా నేను మానసికంగా ఇబ్బందులకు గురి అవుతున్నానని అందు వలన గ్రంథాలయ ఇంచార్జి సెక్రెటరీగా పనిచేయడానికి నాకు ఇక్కడ అసౌకర్యం కలుగుతుంది కాబట్టి ఇట్టి విషయంపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

### నూతన ఎంపీడీవోగా
# ఎస్ సాయి ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ



**మల్దకల్ జూలై19(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో గా ఎస్ సాయి ప్రకాష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను ఎంపీడీవో సిబ్బంది,సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి,టైపిస్ట్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సుస్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం కు బదిలీ వెళ్లారు.ఆయన స్థానంలో నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం నుంచి బదిలీలలో భాగంగా మల్దకల్ మండలం వచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శులు విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటూ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉ న్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం వీధులలో అలసత్యం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలని ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ తెలిపారు.

# బస్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



**దేవరకద్ర జులై 19 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో అదేవిధంగా నియోజకవర్గ కేంద్రంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్ఓబి బ్రిడ్జి కానప్పుడు అప్పుడు బస్టాండ్ ఉండేదని ప్రస్తుతం బ్రిడ్జి అయిన తర్వాత దానికి తోడు దక్షిణ మధ్య రైల్వే వారు రైల్వే గేటు పూర్తిగా బంద్ చేయడంతో అటు ప్రజలు ఇటు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులకు కనీసం నిలబడి ఉండడానికి ఒక షెడ్డు కూడా లేకపోవడంతో వర్షం వచ్చిన, ఎండ వచ్చిన, బస్సుల కోసం అలాగే రోడ్డుపై కాపల కాసి ఉంటున్నామని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అటు ఇటు ప్రయాణికుల కోసము బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బోనాల పండుగకు ముస్తాబవుతున్న దేవాలయం



**దేవరకద్ర జూలై 19 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో ఈనెల 22న బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ దేవాలయం రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. హమాలీ సంఘం వారు ఆలయాన్ని శుభ్రం చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉ ఒడేందుకుగాను అన్ని ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. బోనాల పండుగ వేడుక లను అందరం కలిసికట్టుగా ఐక్య మత్యంతో జరుపుకోవాలని గ్రామ పెద్దలు తీర్మానించారు.

### కొత్త బస్టాండ్ ఏరియాలో డ్రైనేజ్
# వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు








**దేవరకద్ర జులై 19 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కొత్త బస్టాండ్ ఏరియాలోని షాపుల ముందు డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడల్లా నీరు షాపుల ముందు చేరుకొని నిల్వ ఉండడం వల్ల వ్యాపారాలు చేసుకోలేకపోతున్నామని వ్యాపారస్తులు శనివారము మున్సిపల్ కమిషనర్ ను ఒక ప్రకటనలో కోరారు. షాపుల ముందు నీరు నిల్వ ఉండడం వల్ల కనీసం వెళ్లే మార్గం కూడా లేదని వ్యాపారస్తులు తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నదని దీనిపై గతంలో ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోలేదని వ్యాపారస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కొత్త బస్టాండ్ ఏరియాలో వ్యవస్థను ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

### శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని
# దర్శించుకున్న నూతన ఎంపీడీవో



**మల్దకల్ జూలై19(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈఓ సత్య చంద్రారెడ్డి ఆయనకు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు,శేష వస్త్రం బహుకరించారు.వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫిష్ వెంకటేష్ మృతి పట్ల సంతాపం





**దేవరకద్ర జులై 19 ప్రజాజ్యోతి** ప్రముఖ టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకటేష్ శనివారం తెల్లవారుజామున మృతి చెందడం పట్ల అతని స్నేహితులు దేవరకద్ర మున్సిపల్ కు చెందిన కరణం రాజు, జక్కి, ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వెంకటేష్ గతంలో దేవరకద్ర కు వచ్చినప్పుడు శాలువాతో సన్మానం చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. మంచి నటుడు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉన్నదని వారన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తపరిచారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి: డాక్టర్ ప్రేమ్ కుమార్



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 19:** ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు కేటాయించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.గద్వాల్ జిల్లా ఇతర గ్రామాల నుండి పిల్లి గుండ్ల కాలనీకి వచ్చిన సందర్భంగా అక్కడి ప్రజల జీవన విధానం దుర్మార్గంగా ఉ ఒదని.వాళ్ళ జీవన. ప్రామాణాలు చాలా కష్టతరంగా ఉన్నాయని ప్లాస్టిక్ కవర్ తో నిర్మించుకున్న వాళ్ళ గుడారాలు నివసించడానికి అనుకూలంగా లేవని అందుకు గాను జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి ఉ ఒచి వారికి ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించాలని అన్నారు.రాజకీయ నాయకులు కూడా పార్టీలకు అతీతంగా వారి అభివృద్ధి కి సహకరించి వారి జీవన విధానం మెరుగుపడే విధంగా తోడ్పాటు అందించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

# టీ గేట్ చైర్మన్‌గా పి మహేష్ కుమార్

**గద్వాల జూలై19(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ గేట్ వే ఫర్ అడాప్టివ్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ (టీ గేట్) కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ గా పి మహేష్ కుమార్ నియమితులయ్యారు.



ఉత్తర్వుల ప్రతిని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వి వి సత్యనారాయణ ఆయనకు అందజేసి అభినందించారు. కమిటీ కన్వీనర్ గా ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్ వి వి సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా జిల్లా ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ప్రియాంక మరియు ప్రభుత్వ ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ మహమ్మద్ కలీమ్ వ్యవహరించనున్నారు.పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు కమిటీ పని చేయనుంది.

## మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం

**- దామెర ఎస్సై కొంక అశోక్**




**ఆత్మకూరు, జులై 19 (ప్రజాజ్యోతి) :** మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. శనివారం మహాత్మా జ్యోతి భా పూలె పెద్దాపూర్ పాఠశాలలో నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో దామెర ఎస్సై అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఎంతో మంది జీవితాలు నాశనం అవుతున్నాయని, మత్తు మహా విపత్తు లాంటిదని.. అందుకే వాటి జోలికి వెళ్లకూడదని అన్నారు. డ్రగ్స్ మత్తులో నేడు యువత అనేక నేరాలు చేస్తున్నారని, మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాలు వివరించారు. ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో నేరాలను అదుపు చేయడానికి పోలీస్ శాఖ శ్రమిస్తుందని వివరించారు. అలాగే ప్లాంటేషన్ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాలు

**- ప్రధానోపాధ్యాయులు రవి చందర్**





**రాయపర్తి జూలై 19 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రము లోని లహరి ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్లో శనివారం ముందస్తు బోనాలు పండుగ ఉత్సవాలను విద్యార్థులతో నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రవిచందర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ ఉత్సవాలు నిర్వహించామని అన్నారు. ఉత్సవాలకు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ రకాల వేషాలను వేసి సభికులను ఆనంద పరచాలి. కార్యక్రమంలో పోతరాజులుగా సుశాంత్, సిద్ధార్థ లు పలువురిని ఆకర్షించారు. అలాగే శివసత్తులుగా త్రిపురేశ్వరి, హారిత, రిషిత ,హర్షిత, సహస్ర, నిత్యశ్రీ, వేదశ్రీ లు, రస్మిత, తేజశ్రీ, సహన్యా,నిధి ,రాజేశ్వరి లు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు మహేష్, సబితా, స్వాతి ,భాగ్యలక్ష్మి, అన్నపూర్ణ, శ్వేతా, రవళి, జ్యోతి ,స్రవంతి అనురాధలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్ గారే నర్సయ్య

**- 3,000 (3వేల రూపాయలు ఆర్థిక సహాయం) అందజేత**



**రాయపర్తి జూలై 19 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడిని శనివారం మాజీ గ్రామ సర్పంచ్ గారే నరసయ్య ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారాము వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గారే నరేష్ టైఫాయిడ్ జ్వరం తో బాధ పడుతుండగా, వారిని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3,000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి తాజా మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తాజా మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,మాజీ దేవస్థాన డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు పోగుల కొండ వేణు, ఎండీ అక్బర్, ఎండీ యూసఫ్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, మైస వెంకటేశం, పెద్దగోళ్ళ రాజు, కుంట రాంబాబు, ఐత రాజు, బండారి అశోక్, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, గారే వెంకన్న, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, గారే విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## షైన్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 19 :** భూపాలపల్లి పట్టణంలోని షైన్ హైస్కూల్లో శనివారం రోజున బోనాలు పండుగ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఉత్సవాలలో తెలంగాణ బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలిపే విధంగా బోనాలు, పోతరాజుల విన్యాసాలు, డాన్సులు మరియు ఉపన్యాసాలు వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షైన్ స్కూల్ కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ, బోనాల పండుగను మా పాఠశాలలో భక్తిశ్రద్ధలతో జరుపుకోన్నామని తెలిపారు అదే విధంగా అమ్మవారి యొక్క కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఈ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించడం చాలా సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి, అకాడమిక్ ఇంచార్జ్ రాజేష్ కుమార్ తో పాటు పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.



## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్వో



**భీమదేవరపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** మల్లారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ జిల్లాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా అవుట్ రీచ్ సెషన్ ఎక్కడ జరిగింది అని డాక్టర్నివేదితను అడిగి తెలుసుకున్నారు. వీర్లగడ్డ తండలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఇద్దరి చిన్నారులకు టీకాలు ఇవ్వడం జరిగింది అని డాక్టర్ తెలిపారు. అనంతరం ఏఏ ఏం కేంద్రంలో అందుతున్నటువంటి ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచాలని, ఎన్సిడిరీ స్క్రీనింగ్ మొదలు పెట్టాలనీ, ప్రభుత్వ ఆధ్వర్యంలో హైపర్ టెన్షన్, డయాబెటిస్ మందులు వాడేటువంటి ఎక్కువమంది ప్రజలకు ఇవ్వాలని, సూచించారు. ప్రతి మంగళవారము, శుక్రవారము రోజున డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో కుక్కకాటు, టిటి సూది మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం సుధాకర్ హాస్పిటల్ ముల్కనూర్లో టిబి వల్నరబుల్ గ్రూపు ప్రజలకు కొత్త కొండ, వేలైర్, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్నటువంటి సుమారు 150




మందికి ఉచితంగా పరీక్షలు చేసినందుకుగాను డాక్టర్ సుధాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, మల్లారం డాక్టర్ నివేదిత, మల్లారం ఏఎన్ఎం అనిత కుమారి,హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, సిస్టర్లు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం.. గులాబీ జెండా ఎగరేద్దాం..

**ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం**

**ఆత్మకూరు /దామెర , జులై 19 (ప్రజాజ్యోతి) :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ గ్రామ శివారులోని జీఆర్ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అబద్దపు హామీలతో





అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెండు మండలాల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ వసతి గృహాల ఆకస్మిక తనిఖీలు




**తొర్రూరు, జులై 19 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు మండల పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం, చర్లపాలెం హాస్టల్, మహాత్మ జ్యోతిరావు పూలే తొర్రూర్ స్కూల్, 14వ వార్డులోని బాయ్స్ హాస్టళ్ళను మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులోకి అక్కడున్న స్కావెంజర్స్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున వార్డెన్ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉంచుకోవాలని సూచించారు ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఎం జె పి స్కూల్ తొర్రూరు పలు రిజిస్టర్లు తనిఖీ చేసి పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించారు టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి , శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యల పరిష్కారానికి పోరాటం

**- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి**



**తొర్రూరు, జులై 19 (ప్రజాజ్యోతి) :** టీచర్ల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శనివారం తొర్రూరు మండలంలోని గుర్తూరు హై స్కూల్, పిఎస్, మోడల్ స్కూల్ తోపాటు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయల పెండింగ్ సమస్యలైనా సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ రూల్స్ సాధన, నగదు రహిత వైద్య సేవలు, 317 జీఓ సమస్యల సాధనకు, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ అంశాలు, మెడికల్ రియంబర్స్మెంట్ మరియు జీరో వన్ జీరో సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలల సంరక్షనకి అంకితమై సమరశీల ఉద్యమాలకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, గుంటుక శ్రీనివాస్, ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తొర్రూరు స్వచ్ఛతకు ప్రజలు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్**



**తొర్రూరు, జులై 19 (ప్రజాజ్యోతి) :** తొర్రూర్ మున్సిపాలిటీ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు. శనివారం 100 రోజుల కార్యాచరణలో భాగంగా గత రెండు నెలల నుండి పేరుకుపోయిన సమస్యను ఈరోజు జెసిబి సహాయంతో సోమేశ్వర ఆటోమొబైల్ దగ్గర ఉన్న నాలాను డైవర్ట్ చేసి నాలా పారే విధంగా చేశామని అన్నారు. పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆటో లకు తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని అన్నారు. వందరోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిబి మరియు డోజర్ సహాయంతో ఇప్పటికీ 12 వార్డుల దాకా పూర్తి చేశామన్నారు. ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ స్వచ్ఛతకు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వాలి - డీఈవో రవీందర్ రెడ్డి



**తొర్రూరు, జులై 19 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ బడుల అభివృద్ధికి స్థానికులు చేయుట అందించాలని డిఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో సేవా తరుణి ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి సంస్థ పాటుపడటం ప్రశంసనీయమన్నారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ బుచ్చయ్య, లయన్స్ రీజియన్ సలహాదారు డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిస్టిక్ జిఎల్ టి కోఆర్డినేటర్ శారద, డాక్టర్ పి కిరణ్ కుమార్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప, సేవాతరుని ప్రధాన కార్యదర్శి కూన పద్మావతి, కోశాధికారి వేముల మంజుల, శైలజ, ఉమా రెడ్డి, రజిని, సబిత, విమల తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో కోర్టుకు భవనాల పరిశీలన

**- మోడల్ స్కూల్,ఐటీడీఏ వసతిగృహాన్ని సందర్శించిన జిల్లా జడ్జి**





**మరిపెడ, జూలై 19 (ప్రజా జ్యోతి) :** మరిపెడలో నూతనంగా మంజూరైన కోర్టును తాత్కాలికంగా అద్దె భవనంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శనివారం జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎండీ రఫీ,తొర్రుర్ కోర్టు న్యాయమూర్తి ధీరజ్ అడ్వకేట్లు, న్యాయవాదులతో కలిసి మరిపెడలోని మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం,మరిపెడ రోడ్ లోని ఐటీడీఏ గిరిజన వసతి గృహ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి స్థానిక తహసీల్దార్ కృష్ణవేణి భవన సముదాయాల గురించి వివరించారు. రెండు భవన సముదాయాలు పరిశీలించిన అనంతరం వివరాలను హైకోర్టుకు నివేదించి వారి సూచనల మేరకు ఒక భవనాన్ని సంబంధిత శాఖ అధికారుల అనుమతితో తాత్కలికంగా కోర్టుకు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. కాగా మరో మూడునెల్లలో మరిపెడలో కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు అడ్వకేట్లు తెలుపుతున్నారు. వారి వెంట న్యాయవాదులు చిలుకమర్తి వెంకటేశ్వర్లు, బానోతు లాలు, ఏజీపీ లింగాల శ్రీను, ఏజీపీ సబ్ కోర్టు ఆరెల్లి శ్రీను, తౌనుకునూరి సైదులు, అలువాల శ్రీశైలం, బాష్పంగు వెంకటేశ్వర్లు,గంధసిరి ఉప్పలయ్య, తప్పెట్ల మహేష్, తొర్రుర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.ముకుందరావు, వల్లపు ఐలోని,జే భాస్కర్, మైలపాక అశోక్, భిక్షపతి తదితరులున్నారు.

## మరిపెడ ఎంపీడీవోగా వేణుగోపాల్ రెడ్డి



**మరిపెడ, జూలై 19 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఎంపీడీవోగా బి వేణుగోపాల్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన విజయ బదిలీపై దంతాలపల్లి మండలానికి వెళ్లగా వేణుగోపాల్ రెడ్డి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీవో సోమ్లాల్,హౌసింగ్ ఏఈ కీర్తి ఎంపీడీవోను కలిసి శుభాకాంక్షలు తెలపగా,సిబ్బంది పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

## నక్షత్ర దీక్ష పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి నక్షత్ర దీక్ష పోస్టర్నుహుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలోమంత్రి పొన్నం ప్రభాకర్ కి వేద పండితుల ఘనంగాఆశీర్వాదం చేసి వీరభద్ర సమేత భద్రకాళి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో ప్రారంభమయ్యే కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి నక్షత్ర దీక్ష ఉత్తర తెలంగాణ లో భద్రకాళి సమేతంగా ఏర్పడిన కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయంలో ప్రభుత్వం పక్షాన భక్తులు రావడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ శ్రావణ మాసంలో ఈ ప్రాంత భక్తులు భద్రకాళి సామెత శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్న,అందరికీ శుభం జరగాలనీ, ఈ ప్రాంతమంతా మంచి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి పీ కిషన్రావు, మాజీ చైర్మన్ పిడిసెట్ కనకయ్య, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిల స్కూల్‌లో బోనాల వేడుకలు





**దామెర, జులై 19 (ప్రజాజ్యోతి) :** దామెర మండలంలోని ఏకశిలా ప్రైమ్ పాఠశాలలో ముందస్తుగా బోనాల వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోకుల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ దీపా మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలంగాణలో బోనాల పండుగ ప్రత్యేకతను తెలుపుతూ బేతి కొండల్ రెడ్డి ప్రసంగించారు. చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అమ్మవారు మరియు పోతురాజు వేషధారలతో నాట్యాలను చాలా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు, జిఎస్ఆర్



**శాయంపేట జూలై 19 ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలించినప్పటికీ ప్రజలకు చేసింది ఏమీ లేదు అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వకుండా పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదని ఆరోపించారు. అనంతరం కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నానో యూరియాపై రైతులకు అవగాహన కార్యక్రమం



**దామెర, జులై 19 (ప్రజాజ్యోతి) :** నానో యూరియా పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దామెర మండలం పులుకుర్తి గ్రామంలో నానో యూరియా వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు అధిక మొత్తంలో యూరియా వాడడం వల్ల భూసారం తగ్గి తగ్గడంతో పాటు ఖర్చు పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయి. కావున రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని పులుకుర్తి గ్రామ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. విచక్షణ రహితంగా యూరియా వాడడం వలన గాలి నీరు,నేల, కాలుష్యము అవుతుంది. నానో యూరియా వాడటంతో మెరుగైన నత్రజని వినియోగము జరుగుతుంది, పంట పెరుగుదల మెరుగు పడటంతో పాటు అధిక దిగుబడి వస్తుంది, గాలి నీరు నేల కాలుష్యం లేకుండా లేకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది, తక్కువ ఖర్చు, సులభంగా వినియోగించవచ్చును, మొక్క డైరెక్ట్ గా వినియోగించుకునే అవకాశం ఉంటుందని రైతులకు తెలిపారు. రైతులు నానో యూరియా వాడే ఖర్చు తగ్గించుకోవడంతో పాటు అధిక దిగుబడులు పొంది, పర్యావరణాన్ని కాపాడుతూ తమ ఆరోగ్యాన్ని మరియు ముందు తరాల భవిష్యత్తు కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ఏఈఓ పాల్గొన్నారు.

## రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవన నిర్మాణ స్థలం, నిధులు కేటాయించండి

### ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన వైద్య సిబ్బంది

తుంగతుర్తి, జులై 19, (ప్రజా జ్యోతి):
తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం ను తుంగతుర్తి ప్రాంతీయ వైద్యశాల(100 పడకల హాస్పిటల్) గా మార్చడంతో ప్రత్యామ్నాయంగా రావుల పెల్లి గ్రామంలో ఉండాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వెంపటి గ్రామంలో పల్లె దవఖానాలో నిర్వహిస్తున్నామని రావుల పెల్లి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు . శనివారం మండల పరిధిలోని వెంపటి



గ్రామంలో అంగన్వాడి నూతన భవన శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన స్థానిక శాసన సభ్యులు మందుల సామేలుకు వినతి పత్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం మాత్రం తుంగతుర్తి మండలంలోని గ్రామీణ ప్రజానీకానికి వైద్య సేవల నిమిత్తము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రావులపల్లి గ్రామమునకు కేటాయించినారని తెలిపారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సేవలను అందించడం కోసం రావులపల్లి గ్రామం నందు భవన సదుపాయం లేని కారణంగా, తాత్కాలికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వెంపటి ఆయుష్మాన్ ఆరోగ్యం నందు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ భవనమునందు కూడా సరైన సదుపాయాలు లేక రోగులకు వైద్య సేవలు అందించడం ఇబ్బందిగా మారిందన్నారు కావున

తమరు ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన స్థలము మరియు నూతన భవన నిర్మాణం కోసము కావలసిన అనుమతులను మంజూరు చేయాలని వినతిపత్రం ద్వారా అందించినట్లు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మందుల

### చిన్నారులకు బాసటగా నిలిచి ఆర్థిక సహాయానికి హామీ

తుంగతుర్తి, జూలై 19,(ప్రజా జ్యోతి:
తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న చిన్నారులకు ఎమ్మెల్యే మందుల సామెల్ బాసటగా నిలిచారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటేష్ గుండెపోటుతో మృతి



చెందడంతో ఆ కుటుంబ దిక్కుతోచని స్థితిలో ఉండిపోయింది. శనివారం వెంపటిలోని ప్రాథమిక పాఠశాలలో నూతన అంగన్వాడి భవన నిర్మాణ శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ నాయకులు చిన్నారులను చూపించి విషయం తెలుపగా చెల్లించి పోయిన ఎమ్మెల్యే ఇద్దరు చిన్నారులకు చేరో రూ.25 వేల రూపాయలు (మొత్తం రూ.50000) అందజేసి వారి అకౌంట్లో ఫిక్స్ డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మృతుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

నడిగూడెం, జులై 19 ,ప్రజా జ్యోతి:
నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం



జాతీయ సేవా పథకం యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు కంపచెట్లను తొలగించారు ప్రార్ధనా స్థలము ఆటస్థలాన్ని శు భ్రపరిచారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జాన్ పాషా కే శ్రీధర్ అధ్యాపకులు విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అలుగుబెల్లి రవీందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నార్కట్ పల్లి, జూలై 19 ( ప్రజా జ్యోతి):
నార్కట్ పల్లి మండలం నెమ్మానికి చెందిన అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నార్కట్ పల్లిలో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్వతం వేణు అన్నదానం నిర్వహించారు. ఉపేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో



తులతూగాలని ఆకాంక్షించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. మనం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దైద నాగరాజు, మిరియాల సైదులు, వినయ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి

**గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**తండ్రిని కోల్పోయిన చిన్నారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే**

**అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల**

తుంగతుర్తి, జులై 19,(ప్రజా జ్యోతి):
అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రం లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం,వెంపటి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలు నూతన ఓరువడిని



సంతరించు కుంటున్నాయనీ తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో.. చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో వెంపటి అంగన్వాడి భవనానికి రూ.12 లక్షలు, తుంగతుర్తి గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షల అంచనాతో నిర్మించే ఈ భవన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలోని ఎస్సీ పాత కాలనీలో కమిటీ హాల్ నిర్మాణానికి, కొత్త కాలనీలోని కమిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణానికి, చైర్మన్ పేటలోని సీసీ రోడ్డు, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల ను మంజూరు చేయిస్తానని తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సన్నాయిల వెంకటేష్ ఇటీవల గుండెపోటుతో మరణించగా మృతుడి పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పి వారికి రూ.50 వేల ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. సన్నాయిల ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసిల్దార్ దయానందం,ఎంపీడీవో శేషు కుమార్,సిడిపిఓ శ్రీజ, పంచాయతీరాజ్ డి ఈ లింగా నాయ, ఏ ఈ మహేష్, అంగన్వాడి సూపర్వైజర్ మంగమ్మ,గ్రామ కార్యదర్శి వీరేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరీ గోవర్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పుల్లూరు రమేష్,సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ గౌడ్, భాష బోయిన వెంకన్న,తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, దేవాలయ చైర్మన్ సంజీవ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు,పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, గంగ రాజు,తడకమల్ల రమేష్,కలకొట్ల మల్లేష్,దాసరి శ్రీను,సూదగాని రాజయ్య, దేవరపు రమేష్,కొండ వెంకన్న, సంజీవ రెడ్డి,మురగుండ్ల వీరయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి పరీక్షల్లో జిల్లాస్థాయి ప్రధ మ ర్యాంకు తోపాటు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

కోదాడ టౌన్,జూలై 19 (ప్రజా జ్యోతి):
ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల





కోరికలు నెరవేర్చాలని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని శనివారం నాడు ది 19.7. 25 ఉదయం 10 గంటలకు జరిగిన కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఈ "విద్యార్థుల అభినందన సభ,,కి మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ అధ్యక్షత వహించారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ ఆధ్వర్యంలో గత ఎస్ఎస్సి పరీక్షలలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించి ట్రిపుల్ ఐటీ సీట్లు పొందిన తాళ్లూరి రేఖ శ్రీ కి 5000 రూపాయలు అలాగే త్రిబుల్ ఐటీ సీటు సాధించిన నరేంద్రకు 5000 రూపాయలు చొప్పున మొత్తం పదివేల రూపాయలను వారికి క్యాష్ బహుమతి అందించడం జరిగింది. జిల్లాస్థాయి ర్యాంకు , ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం కోసం కృషి చేసిన ఉ పాధ్యాయ సిబ్బందిని సంఘ నాయకులు అభినందించారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ "అభినందన సభ,, కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరు హనుమంతరావు, రావెళ్ళ కృష్ణారావు, వేమూరు విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్ వేమూరు రామయ్య ఉ పాధ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉ పాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## నవభారత్ డిగ్రీ , పీజీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

భువనగిరి,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
స్థానిక భువనగిరి పట్టణంలో గల శ్రీ నవభారత్ డిగ్రీ %డ% పి.జి,కళాశాల యందు,శనివారం నాడు,టాటా స్ట్రైవ్,స్కిల్స్ మరియు నవభారత్ ఆధ్వర్యంలో,క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ డ్రైవ్ లో భువనగిరి,పట్టణ మరియు పరిసర







ప్రాంతాల నుండి దాదాపుగా 150 మంది,అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ గౌడ్, మాట్లాడుతూ ఇట్టి సువర్ణ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకొని ఉద్యోగాలను సాధించాలని సూచించారు.ఈ క్యాంపస్ డ్రైవ్ లో హైదరాబాద్ కు చెందిన టాటా,స్ట్రైవ్,బజాజ్ కాపిటల్,ఐ ఐ ఎఫ్ ఎల్,ఇన్ఫోసెస్ అపోలో,ఫార్మసీ,వావ్ టెక్స్ అకాడమీ కంపెనీ హెచ్ ఆర్ లు అభ్యర్థులకు,ఇంటర్వ్యూ లు నిర్వహించి,48 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు.ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు,పూర్వ విద్యార్థులు,అభ్యర్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,రూరల్ 19(ప్రజాజ్యోతి)
భువనగిరి,మండలం అనంతారం గ్రామంలో భువనగిరి,నియోజకవర్గం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెచ్ఎండీఏ నిధులతో 40లక్షల రూ /తొ అంగన్వాడి బిల్డింగ్, 12లక్షలరూ /తొ ఎస్సీ సబ్ ప్లాన్ 5 లక్షల రూ /తొ డి ఎం ఎఫ్,5లక్షల,రూ/తొ ఆర్ డబ్ల్యూ,ఎస్ 2లక్షల రూ/ ఇ.జి.ఎస్ 10లక్షలరూ,రూ/తొ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా నాయకులు పక్కిరు కొండల్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తు పేద ప్రజలకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మా అనంతరం గ్రామం లో లక్షల రూ /నిధులతో



అభివృద్ధి పనులు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అదే విధంగా గ్రామ ప్రజల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి,ఎర్ర కళమ్మ శ్రీరాములు విట్టల్ వెంకటేష్ సల్ల పండు చిగురు పెల్లి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు ఎలిమిటి కృష్ణారెడ్డి తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

కోదాడ టౌన్, జూలై 19 (ప్రజాజ్యోతి):
ఎస్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ స్నేహలత బోనం ఎత్తుకొని





అందరికీ మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు పండగల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం మన భాద్యత గా చెప్పారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని తెలుసుకోవడంలో ఆసక్తిని చూపించాలన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉ ండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణ మొదలగు వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ను గ్రౌండ్ చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

నల్గొండ జులై 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):
మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లన్నీ



గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మార్చి నెలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ఇప్పటివరకు కొన్ని గ్రౌండ్ కాకపోవడంపై ఆమె పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎవరైనా ఇల్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపకపోతే వారి నుండి ఇష్టం లేనట్టుగా రాతపూర్వకంగా తీసుకోవాలని, అలాంటి వారి జాబితాను రూపొందించి పంపించాలని చెప్పారు. రెండు, మూడు రోజుల్లో మంజూరైన అన్ని ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ కార్యదర్శులతో వివిధ స్థాయిలలో ఉన్న



ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఇన్చార్జి ఎంపిడిఓ సుమలత, కనగల్ తహసిల్దార్ పద్మ, తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేసేవారికి క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం తక్కువ

- తలసేమియా చిన్నారికి రక్తదానం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి జులై 19. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రవీన్ (7) కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ సాయి కృష్ణ సహకారంతో తెలంగాణ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న బట్టు తిరుపతి రక్త దానం చేసి చిన్నారి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేసే వారికి క్యాన్సర్ మరియు గుండె పోటు, కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని,రక్తదానం చేసే వారికి కొత్త రక్త కణాలు ఉత్పత్తి కావడం జరుగుతుందని అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడి కావడం జరిగిందని కావున ప్రతి ఒక్కరూ సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఒకప్పుడు రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే అని నేటి పరిస్థితుల్లో రక్తదానం చేయడం అంటే మన ప్రాణాలను కాపాడుకోవడమే నే భావనను సమాజంలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత బట్టు తిరుపతికి అభినందనలు తెలియజేశారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 19.** శనివారం రెడ్డి సంఘంలో బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆగ్రో చైర్మేన్ కాసుల బాలరాజు సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈకార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్, నాయకులు జంగం గంగాధర్, అంజిరెడ్డి, కృష్ణా రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు కాలేక్ ,ఎజాస్, నార్ల రవీందర్, నార్ల సురేష్, బాబా, గౌస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వ్యవసాయ సలహాదారు పోచారం



**బాన్సువాడ ఆర్ సి జులై 19 (ప్రజా జ్యోతి)** అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి సంఘంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. మొదటి విడుదల మొత్తం 1599 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూరు ఏఎంసీ చైర్మన్ శ్యామల, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, నార్ల సురేష్, ఎజాజ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ, బీర్కూర్ తహసిల్దార్ల బదిలీ

- రెవిన్యూ శాఖలో తనదైన ముద్ర వేసిన తహసిల్దార్ లతా

**బీర్కూర్ బాన్సువాడ ఆర్ సి జులై 19 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ, బీర్కూర్ తహసిల్దార్లు వరప్రసాద్, లత బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. బాన్సువాడ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ బీర్కూర్ కు బదిలీ కాగ. బీర్కూర్ తహసిల్దార్ గా ఉన్న లత బాన్సువాడకు బదిలీ అయ్యారు. బీర్కూర్ మండలంలో ని రెవిన్యూ శాఖలో పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలను ఆమె పరిష్కరించారు ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉంటూ పరిపాలనను గాడిలో పెట్టారు, పలువురు ఆమె చేసిన సేవలను కొని ఆడారు.

### కుల బహిష్కరణ కాదు అని

# ఫిర్యాదు వాపస్ తీసుకున్న సాధురూప



**ఇందల్వాయి మండలం ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రంలోని thrimanpally గ్రామ పంచాయతీ పరిధిలోని మున్నూరు కాపు కు చెందిన సాధు రూప వైఫ్ ఆఫ్ గంగాధర్ 34 అను నేను గత మూడు రోజుల క్రితం మా మున్నూరు కాపు సంఘంపై ఇచ్చిన ఫిర్యాదును తిరిగి వాపాస్ తీసుకుంటున్నానుప్రజావాణిలో నేను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందల్వాయి ఎస్సై ఇరు వర్గాల వారిని పిలిపించి మాట్లాడి గా అక్కడ జరిగిన సమస్యలను అడిగి తెలుసుకునే దిశగా గ్రామం అభివృద్ధి కమిటీ సభ్యులది ఎలాంటి తప్పు లేదని తెలవగా ఇది కులానికి సంబంధించిన విషయం అని తెలుసుకొని కుల సభ్యులతో చర్చ చేసి వారిద్దరిని సమస్యలను పక్కనపెట్టి అంతా కలిసి ఉండాలని ఎస్ఐ ఆదేశాల మేరకు ఈరోజు ఆమె ఇచ్చిన పిటిషన్ తిరిగి వాపస్ తీసుకుంటున్నట్లు ఆమె చెప్పడం జరిగింది గ్రామ అభివృద్ధి కమిటీకి కుల సంఘాలకు గ్రామ ప్రజలకు నేను అనగా సాదు రూప ఎవరి మనోభావాలు దెబ్బతిన్న తప్పుగా భావించొద్దని నన్ను కూడా మీలో ఒక ఆడపడుచు గా చూసి అంత సర్దుకొని నన్ను మీలో ఒకరిగా చూడాలని ఆమె కోరడమైనది కుల పెద్దమనిషి ముందు ఆమె చేసింది తప్పేనని ఒప్పుకొని తీసి వాపోస్ తీసుకున్నట్లు ఆమె చెప్పారు ఇకమీదట ఏ కష్టం వచ్చినా బాధ వచ్చిన కులంతో కలిసి ఉంటానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు శివ తోట ప్రభాకర్ శీలం రాజన్న గోపాల్ గోపు నరసయ్య దర్శపు గంగాధర్ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో శ్రమదానం



**భిక్కనూరు జూలై 19( ప్రజాజ్యోతి)** భిక్కనూరు పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది శనివారం శ్రమదానం చేశారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సి ఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్లో ఉన్న చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను, పరిసర ప్రాంతాలని శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### తెలంగాణ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి





**బీర్కూర్ బాన్సువాడ జులై 19 ప్రజా జ్యోతి** బాన్సువాడ నియోజకవర్గం బీర్కుర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామివారిని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి దర్శించుకున్నరు. ఆయనకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, నర్సరాజు, సాయిబాబా, సత్యనారాయణ, స్థానిక నాయకులు, భక్తులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

# పురాతన నాణాలు, కరెన్సీల ప్రదర్శన

- ఆసక్తికరంగా తిలకించిన విద్యార్థులు





**బాన్సువాడ ఆర్ సి జులై 19 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణానికి చెందిన రుద్రంగి గంగాధర్ దేశ, విదేశీ కరెన్సీ, నాణాలు, స్టాంపులను పట్టణంలోని రిపుల్స్ స్కూల్ విద్యార్థుల కోసం శనివారం 300 సంవత్సరాల క్రితం నాటి నాణాలు, నోట్లను ప్రదర్శించారు. విద్యార్థులకు కరెన్సీల గురించి వివరించారు. 189 దేశాల కరెన్సీతో పాటు 10, 20, 50, 60, 100, 150, 200, 500,1000 రూపాయల నాణ్యాలను ప్రదర్శించారు. అదేవిధంగా పురాతన కాలం నాటి రేడియో లైసెన్స్.. అన్ని దేశాలకు సంబంధించిన స్టాంపులను.. విదేశాలలో రిలీజ్ అయిన మన హిందూ దేవుళ్ళ స్టాంపులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాల్గుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్



**భిక్కనూరు జూలై 19 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు 44వ జాతీయ రహదారి పైన పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు.ఎస్ ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు .డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పెండింగ్ చలాన్లు ఉన్న వారిపైన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

### ఎస్పిఆర్ పాఠశాలలో అడ్మిషన్ల పేరుతో వసూలు చేసిన

# 20 లక్షల రూపాయలను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలి

- ఓపెన్ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసిన తర్వాతనే ఫిజులు వసూలు చేయాలి
- జిల్లా విద్యా శాఖ అధికారికి పిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు బివిఎం, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ



**కామారెడ్డి టౌన్ జూలై 19. (ప్రజాజ్యోతి)** బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి 5000 రూపాయలు వసూలు చేసి గవర్నింగ్ బాడీ లేకుండానే ఫీజులు నిర్ణయించిన ఎస్పిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టానుసారంగా యజమాన్యం ఏకపక్షంగా ఫీజులను నిర్ణయించి వేలది రూపాయలను వసూలు చేస్తున్నారన్నారు. యజమాన్యం చెప్పిన షాపులోనే పుస్తకాలను కొనాలని ఒత్తిడి చేస్తూ ఎక్కువ ధరలు పుస్తకాలను అమ్ముతున్నారన్నారు. ఐఐటీ తరగతి పేరుతో అదనంగా 15 వేల నుంచి 20 వేల రూపాయలు వసూలు చేస్తూ దిశా ప్రోగ్రాం తో పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. తల్లితండ్రులారా మీ సమక్షంలో మాత్రమే ఫిజులను నిర్ణయించాలని విద్యా హక్కు చట్టం చెపుతుంది. వెంటనే ఓపెన్ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసి ఫీజులను నిర్వహించాలన్నారు. అడ్మిషన్ పేరుతో వదులు చేసిన ఐదు వేల రూపాయలను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలి. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ టీంకు,స్టాలిన్, శ్యామ్ ,మనోజ్,సూఫీయాన్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ





**కామారెడ్డి ప్రతినిధి జులై 19. (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని మర్కల్, ధర్మారావుపేట్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం వేసి ఉన్న ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న సదాశివనగర్ పోలీసు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, కామారెడ్డి క్లూస్ టీం, ఫింగర్‌ప్రింట్ టీంలకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. అదనంగా, సిసిఎస్ కామారెడ్డి వారి సహకారంతో సీసీటీవీ ఫుటేజ్‌లు మరియు ఇతర టెక్నికల్ అసిస్టెన్స్ తీసుకున్నారు. ఇతర గ్రామాలలో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకు, తాళం వేసి ఇళ్లకు వెళ్లే వారు తమ విలువైన వస్తువులను పొరుగు వారికైనా, లేకపోతే తనతో తీసుకెళ్లాలనే సూచనలు పోలీస్ శాఖ తరచూ గ్రామాల్లో చాటింపు, వాట్సాప్ గ్రూపుల్లో ద్వారా తెలియజేస్తున్నారు.ాళం వేసి ఇంటిని వదిలి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఈ సంఘటనపై సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ పుష్ప రాజ్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం సహాయంతో దర్యాప్తును వేగవంతం చేశారు. త్వరలోనే నిందితులను గుర్తించి, వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**కమ్మర్ పల్లి జులై 18,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన ప్రదీప్ ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోయి మరణించారు వాడిది పేద కుటుంబం కావడంతో కార్యకర్తల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారు వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈరోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

- ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీలో ప్రభుత్వానికి హెచ్చరిక
- ఏఐపీఎస్సీ యూ రాష్ట్రా అద్యక్షులు బోడ అనిల్




**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూలై 19 :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్‌లో పెద్ద ఎత్తున విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది.ఈ సందర్భంగా ఏఐపీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థుల సర్టిఫికెట్లు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల మేమూలు రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు కడితే గాని సర్టిఫికెట్లు ఇవ్వమంటున్నారు దిన్ని వల్ల వారు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఇది చాలా విషాదకరం" అని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందన్నారు. అసెంబ్లీలో విద్యారంగంపై చర్చ లేకుండా కాలయాపన చేయడం, ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మర్చిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు."బడ్జెట్ లేదంటూ ప్రభుత్వ నేతలు చెప్పడం సరికాదు. మీ ఎమ్మెల్యేలు, మంత్రుల కాన్వాయ్‌లకు జీతాలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయి?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇతర సంక్షేమ పథకాల బడ్జెట్‌లోంచి కొంత భాగాన్ని విద్యార్థుల కోసం కేటాయిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు రూ.150 కోట్లు బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కీం ద్వారా చేరిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన



జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకుండా అసెంబ్లీలో చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంటర్మీడియట్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలి, సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన మెనూ అమలుకు చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే జూలై 23న జరగనున్న విద్యాసంస్థల బంద్ ద్వారా విద్యార్థుల శక్తిని చూపించడమే మాకున్న మార్గమవుతుంది" అని బోడ అనిల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ.విగ్నేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి కర్క గణేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐఎస్డిఎస్ జాతీయ కన్వీనర్ బేకరీ రాజశేఖర్, పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి సతీష్, ఏఐపీఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాగూర్ పీడీ ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, ఎస్ఎఫ్ఐజిల్లా సహాయ కార్యదర్శి దినేష్ ఇతర నాయకులు సాయి కృష్ణ, సృజన్, శివ, గణేష్, యశ్వంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### మెరిడియన్ పాఠశాలలో
# ఘనంగా బోనాల పండుగ సంబురాలు




**సిద్దిపేట ప్రజాజ్యోతి :**తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను పురస్కరించుకుని మెరిడియన్ పాఠశాలలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పాఠశాల ఆవరణను పండుగలా అలంకరించారు.విద్యార్థులు కర్రసాములు, బోనాలు, డప్పులు,పోతరాజుల ఆటలు, శివాసత్తుల ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. బాలికలు బోనాలు ఎత్తడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి రాజా వెంకటరెడ్డి ప్రిన్సిపల్ రాజేందర్రెడ్డి సౌజన్యలు మాట్లాడుతూ"ఇలాంటి ఉత్సవాల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుంది. ఇది వారిలో భౌతిక విద్యతో పాటు సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడుతుంది. "విద్యార్థుల ప్రదర్శనలు %-% నృత్యాలు, పాటలు, మరియు జానపద కళల రూపకాలు %-% కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల ఉత్పత్తి, అంతర్భాగాలు, మహిళల పాత్ర వంటి అంశాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. చివరగా, ఉపాధ్యాయ బృందానికి, కార్యక్రమంలో భాగమైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

### 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిడిదొడ్డి
# మండలాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది

- విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిఆర్ఎస్ నాయకులు బీటీ రోడ్ల పేరుతో పాదయాత్ర చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ నాయకులు



**మిరుదొడ్డి :జూలై 19(ప్రజా జ్యోతి) :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బీటీ రోడ్లకు నిధులు మంజూరై ఏండ్లు గడుస్తున్న రోడ్ల అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా కాకముందే కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విమర్శలు వస్తాయన్న భయంతో గ్రామాల్లో పాదయాత్రల పేరుతో పబ్బం గడుపుతున్నారని బి ఆర్ ఎస్ నాయకుల పై మండిపడ్డారు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే తప్ప బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులకు బిల్లులు రాక ఎంతో అవస్థలు పడ్డామని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుడైన చెరుకు శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులు లేదని మండిపడ్డారు. దమ్ముంటే చర్చలకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక డంపుపై
# సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసుల కొరడా



**కోహెడ, జూలై 19 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కోహెడ పోలీసులతో కలిసి శంకర్‌నగర్ గ్రామ శివారులో జరిగిన అక్రమ ఇసుక డంపును పట్టుకొని భారీగా 70 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఈ డంపును నిర్వహిస్తున్న ఎస్ఎస్‌బీ బ్రిక్స్ యజమాని గజే సత్యనారాయణపై విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ఈ దాడిని నిర్వహించారు. కేసును కోహెడ ఎస్ఐ అభిలాష్ నమోదు చేసి, మిగిలిన విషయాలపై విచారణ ప్రారంభించారు. డంపు చేసిన ఇసుకను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేయడం, పేకాట, జూదం, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్టు సమాచారమైతే వెంటనే మాకు తెలియజేయాలి అని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించాలసిన ఫోన్ నంబర్లు: 8712667445, 8712667447, 8712667446 సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అని టాస్క్‌ఫోర్స్ అధికారులు హామీ ఇచ్చారు..

# హాస్పిటల్ చుట్టూ పిచ్చి మొక్కల తొలగింపు



**జగదేవపూర్‌బీ జూలై 19(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను శనివారం గ్రామ కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్మూలనలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒకరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పిచ్చి గడ్డి ఉన్న చోట గడ్డి మందు పిచికారి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు చెత్త చెదారాన్ని రోడ్ల వెంట వేయవద్దని, చెత్త బండిలో వేయాలని కోరారు.

# 27 లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలి

- నిర్ణీత సమయంలో డెలివరీ చేయకుంటే చర్యలు తప్పవు
- రైస్ మిల్లర్లు సహకరించాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి )19 జూలై :** సి ఎమ్ ఆర్. నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.రబీ 2023-24 సీఎంఆర్ డెలివరీ, సంబం ధించి నర్సాపూర్ లోని సాయి కృష్ణ రైస్ మిల్లు నందు జిల్లా పౌరసరఫరాల అధికారి . నిత్యానందం , అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ యమ్. డి అబ్దుల్ నిసార్ తో కలిసి సీఎంఆర్ పెండింగ్ పై పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ (యాసంగి) 2023-24 సీజన్ కు సంబంధించి జిల్లా లోని 67 వరి మిల్లులకు 2,52,013 మెట్రిక్ టన్నుల ధ్యానాన్ని కెటాయించడం జరిగింది. ఇందుకు గాను మిల్లెర్లు 1,70,791 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 1,64,826 మెట్రిక్ టన్నుల బియ్యం, (96.51%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 5,965 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు. లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో అనగా 27.07.2025 తేదీ లోపాల డెలివరీ చేయాలన్నారు. లేనిచో సదరు మిల్లులపై చర్యలు తప్పవన్నారు. మరియు రైస్ మిల్లర్ యజమానులు. సివిల్ సప్లై అధికారులు సమన్వయముగా పని చేసి నిర్నిత గడువు లోగ సీఎం ఆర్ ను డెలివరీ చేయాల్సిందిగా అధేశించారు.

### సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి
# చేసుకున్న వారికి ధ్రువ పత్రాలు అందజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్

- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి





**జహీరాబాద్ జూలై 19( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు శనివారం ధ్రువ పత్రాలు అందించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి. సందర్భంగా ఎంపి సురేష్ శేట్కార్, సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు స్వయం ఉపాధితో చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి లభి స్తుందన్నారు. సెట్విన్‌లో శిక్షణ పొందే అభ్యర్థులకు ఉజ్వల్ పౌండేషన్ ఆధ్వర్యంలో 25% ఫీజు చెల్లిస్తామని చెప్పడం చాలా అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎం.డి.వేణుగోపాల్‌రావు, అర్డీవో రాంరెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు, ఎంపిడిఓ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహా రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు.రాజశేఖర్, తాహేరా బేగం, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, మాజీ వైస్ యం.పి.పిరాములు, మల్లారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గుండా రెడ్డి, శుక్ల వర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అరుణ్, రాజు, నాగి శెట్టి, ఇమామ్ పటేల్, జుబేర్ పటేల్, జావీద్, గోపాల్, నర్సింహులు, బాణోత్ రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు కిరణ్ గౌడ్, సునీల్, మల్లికార్జున్ మరియు సెట్విన్ శిక్షణ సిబ్బంది, అధికారులు, సెట్విన్ శిక్షణ పొందిన అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఉండదు.. బోనాల పండుగకు సెలవు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ( ప్రజాజ్యోతి) 19 జూలై :** జూలై 21 సోమవారం బోనాల పండుగ సెలవు దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈనెల 21 సోమవారం ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉన్నందున అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని తెలియజేస్తూ, ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి 21 సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సహకరించాలన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

- పదిలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ అందజేత
- జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 19** మండల కేంద్రమైన కౌడిపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా 2024 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి 500 పైగా మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్ లు గ్రామ ప్రముఖులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ .. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువులో పోటీ తత్వంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య బంగారు భవిష్యత్తుని ఇస్తుందన్నారు . పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైనది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన యువ నాయకులు శ్రీనివాస్ గుప్తను అందరు అభినందించి ,శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ గుప్తా ఉపాధ్యాయులను, అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాజిత్ హాలీ ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పుండరీకం గౌడ్ ,మోహన్ రెడ్డి గ్రామ పెద్దలు మాటూరు శాఖయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజరంపేట మల్లేశం, చంద్రం దుర్గ గౌడ్ , ,సత్యనారాయణ గౌడ్ మోతిలాల్ గౌడ్, మక్బుల్, దర్జీ చంద్రం వెంకటేశం, కుర్మ లక్ష్మణ్, నాన్ల వెంకట్ గుప్తా, నాసర్ ఖాన్, గుడ్డంల వెంకటేశం, సంజీవ్, నరేందర్ ఎస్ఎంసి చైర్మన్ రాధిక, పూర్ణిమ, మాజీ చైర్మన్ లు,జగన్, మమత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర పాఠశాలలో ఘనంగా ఆషాడం బోనాల జాతర

- ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ





**అందోలు, జూలై 19, (ప్రజాజ్యోతి):** ఆషాడ మాసం పురస్కరించుకొని అక్షర పాఠశాలలో బోనాల పండుగ శనివారం ఘనంగా నిర్వహించారు. ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు పాఠశాల నుండి ప్రారంభమయి వట్పల్లి గ్రామంలోని దుర్గమ్మ ఆలయం వరకు కొనసాగాయి. పాఠశాల తరపున అమ్మవారికి బోనాలు సమర్పించే ఈ కార్యక్రమం ఆద్యాంతం విద్యార్థుల నృత్యలతో, పోతురాజుల విన్యాసాలతో చూపరులను ఆకట్టుకుంటుంది. పాఠశాలలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్ స్పందిస్తూ.. తెలయిగాణ రాష్ట్ర సంస్కృతిని ఇనుమడింపజేసే బోనాల పండుగ కార్యక్రమం తమ పాఠశాలలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నాం అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా పల్లె నుండి పట్టణం వరకు వైభవంగా సాగే బోనాల జాతర తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకి ప్రతీక అని, నాణ్యమైన విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విద్యార్థుల ఆసక్తులు పెంపొందించాలనే ఉద్దేశంతో బోనాల పండుగ పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఇనుమడింపజేసే కార్యక్రమం తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బండారు శ్రీకాంత్ రావుని
# కలిసిన గజ్వేల్ నూతన సీఐ

**ప్రజా జ్యోతి వర్గల్ జులై 19:** గజ్వేల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావునీహైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా బండా శ్రీకాంత్ రావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ గజ్వేల్ సర్కిల్ లో శాంతి భద్రతలను కాపాడాలని చట్టాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ సహకారం ఎల్లవేళలా ఉంటుందని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు.



### సిద్దిపేట జేడియం ప్లే
# పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** జేడియం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బోనాలను నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకున్నారు. చిన్నపిల్లలు కావడంతో విద్యార్థులు ఇంకా చిన్న పిల్లలు కావడంతో సాంప్రదాయ దుస్తులు, పోతరాజు వేషధారణతో మురిపించారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడియం ప్రిన్సిపల్ మాట్లాడుతూ బోనాలు అనేది మనకు సంప్రదాయ పండుగ కాబట్టి పిల్లలకు సాంప్రదాయ విలువలు నేర్పే విధంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో జరుపుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ,పాల్గొన్నారు.

### నక్క రాములుగౌడ్ సంతోష
# దంపతులకు రామయ్య తలంబ్రాలు

- అందజేసిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు
- రామకోటి రామరాజును సన్మానించిన రాములు గౌడ్

**గజ్వేల్ జులై 19 ప్రజాజ్యోతి** భద్రాచల రామయ్య తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను శనివారం నాడు గజ్వేల్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ సంతోష దంపతులకు తలంబ్రాలు పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మాకు భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అని రామకోటి రామరాజు ఘనంగా సన్మానించారు గజ్వేల్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి భావాన్ని ప్రతి వ్యక్తిలో పెంపొందించడం చాలా గొప్ప విషయం అన్నారు. తెలిపారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.



# నీటి విడుదలకు మంత్రికి వినతి

నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )** వ్యవసాయ రంగానికి సాగునీటి నీ సింగూర్ జలాషాయం నుండి వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శనివారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హైదరాబాదులో కలిసి పత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలో వెల్దుర్తి, మాసాయిపేట,కొల్చారం మండలాలకు కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి హల్దీ వాగు ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. అలాగే సింగూర్ రిజర్వాయర్ నుండి కొల్చారం మండలంలోని సాగును తక్షణం నీటిని విడుదల చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ నీటి విడుదలకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఇన్చార్జ్ రాజిరెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి - తహశీల్దార్, ఎంఈఓ





**బషీరాబాద్ జులై 19 ప్రజాజ్యోతి :** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తాసిల్దార్ షాహిదాబెగం, ఎంఈఓ రాములు అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం రోజు మండల తహసిల్దార్ షాహిదాబెగం, ఎంఈఓ రాములు మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది వండిన భోజనాన్ని పరిశీలించారు, రోజువారీగా విద్యార్థులకు వండిపెట్టి భోజనం మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ప్రభుత్వం ఇచ్చినటువంటి పాత్రలలో మాత్రమే మధ్యాహ్న భోజనం వండిపెట్టాలని అన్నారు. వర్షాకాలం కాబట్టి వంటగది శుభ్రంగా ఉండాలి, బియ్యాన్ని మంచిగా కడిగి వండి పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి తహసిల్దార్, ఎంఈఓ, సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హీర్యా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి శ్రావణి మేడం తదితరులు పాల్గొన్నారు.

## 317 బాధితులకు న్యాయం చేయాలి

### తపస్ రాష్ట్ర కోశాధికారి కరణం లక్ష్మీకాంత రావు




**బషీరాబాద్ జులై 19 ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ లో భాగంగా బషీరాబాద్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రకో శాధికారి కరణం లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం 317 జీవోను ఉపాధ్యాయ చరిత్రలో చీకటి జీవోగా రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో చెప్పడం జరిగింది అలాగే వారు మేనిఫెస్టోలో కూడా పెట్టడం జరిగింది కాబట్టి బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేసి కొన్ని ఏళ్ల నుంచి వారి కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్న ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగుల సరెండర్ బిల్లులు, డిఏ బకాయిలు బిల్లులను పెండింగ్లో పెట్టి సకాలంలో చెల్లించడం లేదని వాటిని ఏ నెలకుఆనెల చెల్లించాలనిప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతుందని అందుకు ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు.సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో బషీరాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాజుల వీరేశం,కవిత, కే శోభ ,జిల్లా బాధ్యులు చంద్రశేఖర్ గౌడ్, పట్లోళ్ల అనిల్, రవి గౌడ్,దాసశ్రీనివాస్, మండలబాధ్యులు అనిల్ కుమార్ బస్సుడే, కే శ్రీనివాస్,సునీత తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రోడ్డు నిర్మాణంతో నిలిచిన వరద నీళ్లు

- 10 ఎకరాల మేరకు నీట మునిగిన కంది పంట
- రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తోనే వరద నీరు నిలిచింది రైతు బిచ్చి రెడ్డి





**తాండూర్ జులై 19 ప్రజాజ్యోతి :** నూతనంగా నిర్మించిన లింకు రోడ్డు నిర్మాణంతో వరద నీరు నిలిచిపోయి పది ఎకరాలకు మేర కంది పంట నీట మునిగిందని సిరిగిరి పేట గ్రామానికి చెందిన రైతు బిచ్చిరెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఎప్పుడు జరగని రీతిలో ఈ ఏడాది వరదనీటి ముంపుకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాండూరు మండలం అల్లపూర్ గ్రామ శివారు నుండి సిరిగిరిపేట గ్రామానికి నిర్మించిన నూతన లింకు రోడ్డు కు ఇరువైపులా తవ్విన కాలువను మూసివేయడంతోనే వరద నీరు మా పొలములోకి వచ్చి నిలిచిపోయయని ఆవేదన వ్యక్తపరిచారు. పంట పొలాల మధ్య నిర్మించిన లింకు రోడ్డు కారణంగా వరద నీరుకు అడ్డంగా మారిందని చెప్పారు. దీంతో గ్రామానికి చెందిన బిచ్చి రెడ్డి, హన్మంత్ రెడ్డి లకు చెందిన కంది పంట పూర్తిగా మునిగిపోయిందని పలువు రైతులు చెప్తున్నారు. వేసిన కంది పంట నీట మునిగిపోవడంతో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## సయ్యద్ మల్కాపూర్ ప్రైమరీ పాఠశాలలో పిఆర్ టియు సభ్యత్వ నమోదు






**పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** పిఆర్ టియు టిఎస్ పరిగి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డి బుగ్గయ్య, రాకేష్ ఆధ్వర్యంలో శనివారం రెండవ రోజు క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా సయ్యద్ మల్కాపూర్ ప్రైమరీ పాఠశాలలో సరస్వతీ దేవికి పూజ కార్యక్రమం నిర్వహించి సభ్యత్వ నమోదు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు బుగ్గయ్య మాట్లాడుతూ జాఫర్ పల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుని వారికి సరి అయిన సూచనలు చేస్తూ మన సంఘము ద్వారా ఉపాధ్యాయుల అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, దీని అనుగుణంగా మీ యొక్క ముఖ్యమైన సమస్య పైన రాష్ట్ర ముఖ్యమంత్రితో మన ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అనేక సందర్భంలో ప్రస్తావించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ 20 రోజులలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని ఫోను ద్వారా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కు తెలియజేయడం జరిగింది, ఉన్నత పాఠశాల చిట్యాల లో పెండింగ్ బిల్లుల పైన చర్చ చేస్తూ ప్రతినెలా 700 కోట్లు రూపాయలతో మన పెండింగ్ బిల్లు అన్ని అతి త్వరలోనే పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా కార్యవర్గ సభ్యులు భీమయ్య, సాయిలు, శ్రీను, సుధాకర్, శ్రీశైలం, రమేష్, సురేష్, ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఆక్రమక విదేశీ కలుపు మొక్కలపై అవగాహన

- కలుపు మొక్కల నిర్మూలనలో శ్రమదానం ద్వార ప్రజల భాగస్వామ్యం
- ఏకో పాన్ సొసైటీ అధినేత మెట్టు సాయి సంపత్







**బషీరాబాద్ జులై 19 ప్రజాజ్యోతి :** గ్రామాలలో అక్రమ విదేశీ కలపు ముక్కలపై అవగాహన సదస్సు కలుపు మొక్కల నిర్మానలో శ్రమదానం ద్వారా ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తున్న ఏకోపాన్ సొసైటీ అధినేత సాయి సంపత్ వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం, బద్లాపూర్, ఖాశీంపూర్, కుప్పన్ కోట్ గ్రామాలు పర్యావరణ పరిరక్షణకు హానికరమైన ఆక్రమక విదేశీ కలుపు మొక్కలను నిర్మూలించేందుకు గ్రామస్థాయిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళా సంఘాలు, రైతులు, యువత మరియు గ్రామ పెద్దలు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎకో ఫాన్ సొసైటీ సమన్వయంతో నిర్వహించగా, వయ్యారి భామ, సీస కమ్మరి, ముల్ల పూ అళం, గుర్రపు డెక్క, బుడిద అళం లాంటి ఆక్రమక విదేశీ మొక్కల వల్ల పర్యావరణం, జీవవైవిధ్యం, పంటలు, ఆరోగ్యం, నీటి వనరులకు ఎదురవుతున్న ముప్పు గురించి ప్రజలకు వివరించబడింది.ఈ సందర్భంగా గ్రామస్థాయిలో బహిరంగ సమావేశం, అవగాహన ర్యాలీ, మరియు వన సముదాయ నిర్మూలన శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. మహిళా స్వయం సహాయ సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థులు మరియు గ్రామ యువత వయ్యారి భామ, సీస కమ్మరి, ముల్ల అళం, గుర్రపు డెక్క, బుడిద అళం లాంటి ఆక్రమక విదేశీ మొక్కల మొక్కలను శ్రమదానం ద్వార తొలగించారు. ఎకో ఫాన్ సొసైటీ అధినేత మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ "విదేశీ ఆక్రమక మొక్కలు మన వ్యవసాయ భూములను పీక్కుంటున్నాయి. ఈ కలుపు మొక్కల వల్ల పంట దిగుబడి తగ్గుతోంది, నేల సమతుల్యం దెబ్బ తింటుంది, జీవవైవిధ్యం నాశనం అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో నిర్మూలన చర్యలు తీసుకోవడం అత్యవసరం." అని వివరణ ఇచ్చారు, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమ%ళి%లో స్థానికులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు, ఎకో ఫాన్ సొసైటీ ప్రతినిధి తలారి విక్రమ్ ముదిరాజ్, రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్య గురువు శ్రీనివాస వరప్రసాద్‌ను సత్కరించిన డాక్టర్ శోభరాజు దంపతులు



**శేరిలింగంపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** మాదాపూర్ చదువుతో పాటు లలిత కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కూచిపూడి నాట్య గురువు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ పాటి తెలిపారు. మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో శనివారం అన్నమయ్యపద కోకిల, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభరాజు దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శోభరాజు మాట్లాడుతూ దేశ విదేశాలలో ఉన్న వారికి ఆన్లైన్ కూచిపూడి తరగతుల ద్వారా నేర్పించడం సంతోషమన్నారు. భావితరాలకు లలిత కళల గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులను ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే విధంగా తీర్చి దిద్దాలని కోరారు. కూచిపూడి నాట్య గురువు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ పాటి మాట్లాడుతూ... గత 18 సంవత్సరాలుగా కూచిపూడి నృత్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.ఇప్పటి వరకు 300 మందికి పైగా శిక్షణ ఇచ్చాన్నారు.అందులో దాదాపు 20 మందికి పైగా గురువులుగా మారి వారు కూడా శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.తన శిష్య బృందాలతో తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర ప్రముఖ దేవస్థానాలలో, యూనివర్శిటీలలో, ప్రముఖ ప్రాంతాలలో స్టేజి షోలను ఇచ్చినట్టు తెలిపారు. రవీంద్రభారతిలో చేసిన గోధాకళ్యాణం (కూచిపూడి యక్షగానం) నృత్యప్రదర్శన పలువురు ప్రముఖుల ప్రశంశలను పొందినట్టు పేర్కొన్నారు.చేసిన సేవలకు గాను నిసింబిత జ్ఞానపీఠ అవార్డు. ఉగాది పురస్కార అవార్డు, గురుసామ్రాట్, అదిత్య నాట్యనంది తదితర బిరుదులను అందుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు.భరతవేద ఆర్ట్ అకాడమీ ద్వారా విద్యార్థులకు శిక్షణ తరగతులను అందిస్తు సామాజిక సేవా కార్యక్రమాలని మరిన్నీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యపురం సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్-గండిమైసమ్మ 6 లైన్ రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లైఓవర్ పనుల వేగవంతం

### జులైలో పూర్తి, సెప్టెంబరులో ప్రారంభం లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష



**కుత్బుల్లాపూర్ జులై 19(ప్రజా జ్యోతి) :** మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 6 లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్ మల్లంపేట్ ఎగ్జిట్ ఓ ర్ ర్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొంపల్లి నుండి బహదురుపల్లి, గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1.5కి మీ రోడ్డు ఫారెస్ట్ ని అనుకోని ఉండడం వలన ఫారెస్ట్ సంబందించిన అనుమతుల గురించి నిన్న మినిస్టర్ ఛాంబర్‌లో జగౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమావేశంలో మినిస్టర్ గారు సదురు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరిలోపు పనులు పూర్తిచేసుకోని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించారు అదే విదంగా జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారి లో షీల్డ్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి %ఇ% హెచ్ఎండిఏ కమిషనర్లతో, రెవిన్యూ డివిజినల్ %ఇ% జోనల్ కమీషనర్ ఆఫీసర్లతో, తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వర్ష కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-ఎమ్మెల్యే శ్రీ గణేష్






**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 19 (ప్రజా జ్యోతి) :** వర్ష కాలంలో కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచించారు. శుక్రవారం సాయంత్రం బోయినపల్లి ప్రాంతంలో బారి వర్షం కురిసింది ఈ వర్షానికి కంటోంమ్నెట్ నియోజకవర్గాము పరిధిలోని ఆరవ వర్డ్‌లో గల మర్రి రామ్ రెడ్డి కాలనీ హర్ష వర్ధన్ కాలనీ, నెల్లూరు పోచమ్మ ఆలయం విధి సీతారాం పురం కానీ లతోపాటు ముంపునకు గురైన పలు ప్రాంతాలను శనివారం సాయంత్రం మల్లి కురుస్తున్న వర్షంలోనే కంటోంమ్నెట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్థానిక %లీజీరీ% నాయకుడు, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లతో కలిసి లోతట్టు ప్రాంతాల్లో పర్యటిం చారు. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న సహాయక పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. ఈ నేపథ్యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎ లాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షా కాలంలో అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంచేస్తూ ప్రజలను కాపాడాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం అయన మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్లుగా ఈ సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఈ దుస్థితి వచ్చిందని, ఎన్నో ఏళ్ల నుంచి అధికారం వెలగబెట్టిన వారు ఎందుకు ఈ సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని చేపట్టడంతో కంటోన్మెంట్ బోర్డుకు చెందిన భూములను తీసుకుని దాని పరిహారం కింద 303 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా ఆ నిధులు కంటోన్మెంట్ బోర్డుకే చెందే విధంగా జీవో ఇప్పించి ఆ నిధులు బోర్డుకు వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు ఈ ప్రాంత ఎంపీగా కూడా పనిచేసిన రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత సమస్యలు తెలిసి ఉండడంతో కంటోన్మెంట్ బోర్డుకు నిధులు లేవనే విషయం కూడా తెలిసినందున రాష్ట్ర ప్రభుత్వం రక్షణ శాఖకు చెల్లించాల్సిన 303 కోట్ల రూపాయలను కంటోన్మెంట్ బోర్డుకు వచ్చే విధంగా కృషి చేశారని,వచ్చిన 303 కోట్ల నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలాలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు అభివృద్ధి చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేగా తాను కూడా తీవ్రంగా కంటోన్మెంట్ బోర్డు పై ఒత్తిడి తీసుకు వస్తున్నానని తెలిపారు.కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యుడు శరత్,శ్యామ్యూల్, లికేష్,భాగ్యా రెడ్డి స్థానికులు మాల్యాద్రి, తదితరులు పాల్గున్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జులై 19(ప్రజా జ్యోతి) :** 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, శ్రీ కృష్ణా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు నర్సింహులు, కోశాధికారి చంద్ర శేఖర్, సంయుక్త కార్యదర్శి చిరంజీవి, బి.కురుమూర్తి, ఎన్.నరేందర్ నాయుడు, పి.నందు, బి.చంద్రశేఖర్, కార్యనిర్వహక కార్యదర్శి వెంకటేశం, శేఖర్, శ్రీహరి గౌడ్, ప్రభాకర్, సుబ్రమణ్యం, ఆంజనేయులు, రాజు రెడ్డి, రాధాకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కిండర్‌లా పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ





**పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలోని కిండర్ లా పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ బాబా అర్చన ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బాబా అర్చన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బందుశ్రీ రేణుకా, స్వప్నా, విద్యార్థుల తోపాటు వారి తల్లిదండ్రులు లాస్య, అంజమ్మ, స్వప్నా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోసిన సీనియర్ నాయకులు, బీ బ్లాక్ అధ్యక్షులు అనిల్ గుప్తా



**యాలాల్ జూలై 19 ప్రజాజ్యోతి :** యాలాల మండలం చెన్నారం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో, ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగిందని సీనియర్ నాయకులు, బీ బ్లాక్ అధ్యక్షులు అనిల్ గుప్తా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, ముగ్గు పోసిన అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మకంగా నిబంధన మేరకు నిర్మాణం జరిగేలా చూస్తామని అన్నారు. ఇంటి నిర్మాణానికి విడతల వారీగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. లబ్ధిదారులు పనులు ప్రారంభించుకుని తొందరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ మల్లయ్య, పంచాయతీ సెక్రెటరీ శేఖర్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కులం అడ్డొచ్చిందని మల్లేష్ హత్య

- హంతకులను కఠినంగా శిక్షించాలి
- దళితులకు రక్షణ లేకుండా పోయింది
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య




**తాండూర్ జులై 19 ప్రజాజ్యోతి :** కులం అడ్డొచ్చిందని ఓ దళిత యువకుడిని అకారణంగా హత్య చేశారని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోఏడాది కాలంలోనే 10 కుల దురహంకార హత్యలు జరిగాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కులాంతర వివాహిత రక్షణ చట్టం తెస్తామన్న వాగ్దానం ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండ లం కిషన్ రావు పేట గ్రామంలో నలుగురి మల్లేష్ (26)అనే యువ కుడు అదే గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ తిని గత కొన్నేళ్లుగా ప్రేమించు కుం టున్నామని యువతి తల్లిదండ్రులకు చెప్పే ప్రయత్నంలో యువతితండ్రితో పాటు బాబాయి ఇద్దరు కత్తులతో దాడి చేసి కులదురహంకార హత్యకు పాల్పడ్డారని చెప్పారు. మల్లేష్ తక్కువ కులం వాడు కావడంతో ఈ హత్య జరిగింద న్నారు. రాష్ట్రంలో రోజురోజుకి కులం పిచ్చి ముదిరి పోతుందని చెప్పా రు.తక్షణమే మృతుడు మల్లేష్ ను హత్య చేసి వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పదేండ్ల కాలంలో 132 కుల దురహంకార హత్యలు జరుగా యన్నారు. ఇప్పటికైన కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని పోలీసులు చట్ట ప్రకారంగా మేజర్లు అయిన జంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో హత్య జరుగకుండా ప్రభుత్వం అప్రమత్తం కావాలన్నారు.

## సమయానికి రాని ఆర్టీసీ బస్సులు

- విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు
- సిఐటియు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన



**తాండూర్ జులై 19 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ ఆర్టీసీ బస్సు డిపో ద్వారా బస్సులను సమయానికి నడపకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు ఇబ్బందులు ఎదురుకొంటున్నారని సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోజు తాండూర్ బస్సు డిపో ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు సమయానికి రాక పోవడంతో ఇబ్బందులు ఎదురు కోక తప్పడం లేదని గుర్తు చేశారు. ఆర్టీసీ కంట్రోలర్ రఘుపతి శంకర్ బస్సులను నిర్దేశించిన సమయం ప్రకారం నడపడం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలందరికీ ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం ఇబ్బందులు పెడుతుందని గుర్తు చేశారు. తాండూరు ఆర్టీసీ బస్సు డిపోలో ఇద్దరు కంట్రోలర్స్ బదిలీ అయినప్పటికీ రిలీవ్ చేయకుండా ఆర్టీసీ డిపో అధికారులు నిర్లక్ష్యం చేయడంతోనే ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కురువ బాలప్ప, పూలే అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రఘుపతి, విద్యార్థులు,ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా

## మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు

మల్యాల, జులై 19 ,ప్రజా జ్యోతి: స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గ్రామాలలోని నాయకులను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ పల్లె పల్లెనా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మల్యాల మండలంలోని లంబడి పెల్లి మ్యడం పెల్లి గ్రామాలలో



కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి, చొప్పదండి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై ఉందన్నారు. అవినీతి రహిత పాలన ప్రజా సేవ చేస్తూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారం తిరుపతి, మ్యక లక్ష్మణ్, ముత్యాల నరసింహారెడ్డి, గుర్రం వెంకన్న గౌడ్, దిండు ప్రవీణ్, మరాఠీ సత్తన్న, చంద్రశేఖర్, చంద్రయ్య, గంగారెడ్డి , బండి రవి గౌడ్, జంగిల్ హనుమంతు, కర్ణాకర్, సురేష్ ,దేవయ్య, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇన్స్పైర్ అవార్డ్స్ అవగాహన సదస్సు లు

జగిత్యాల అర్బన్, జూలై 19, (ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్ (డి.సి.ఇ.బి) నందు రెండు రోజులుగా జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ అవగాహన సదస్సు లో జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లాడుతూ నవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా ప్రతి పాఠశాలలో ఐడియా బాక్స్ ను ఏర్పరిచి విద్యార్థులచే సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తింపచేసి వాటిని ఒక పేపర్ పైన రాసి ఐడియా బాక్స్ లో వేయడం. అందరితో చర్చించి ఆ సమస్యలకు పరిష్కారం కనుక్కోవడం. సమాజంలో ఎక్కువమంది



ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కరించే లాంటి నూతన ఆవిష్కరణలు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున దీని గురించి విద్యార్థులకు వివరించి నాణ్యమైన ఉత్తమమైన ఆలోచనలతో నామినేషన్లు వేయాలని హాజరైన ఉపాధ్యాయులకు ఆదేశించారు. నామినేషన్లు వేసే ప్రక్రియ పై రాజ్ కుమార్,వినూత్న ఆలోచనలు సేకరించడం పై సునీల్, ఆకు రాజు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.కరీంనగర్ రిసోర్స్ పర్సన్ సెర్చ్ మల్లేశం మన చుట్టూ ఉన్న సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు ఎలా ఆలోచించాలో వివరించారు.జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా లోని ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లు వేసి జిల్లా, రాష్ట్ర స్థాయి కి ఎక్కువ ప్రదర్శనలు ఎంపికయ్యే విధంగా అందరూ ప్రయత్నించాలన్నారు.గతం లో సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న మెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సతీష్ గతం లో జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీలలో పాల్గొన్న గైడ్ టీచర్ శారద ను ఈ సందర్భంగా సన్మానించారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా బోనాల పండగ....

సుల్తానాబాద్, జులై 19 (ప్రజా జ్యోతి ) : సుల్తానాబాద్ స్వప్న కాలంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధరణలు ధరించి తీన్మార్ డప్పుల మధ్య బోనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు.బోనాల పండుగ మతసామరస్యానికి ప్రతీక అని, ఈ పండుగ సమాజంలోని రుగ్మతలను, దుష్టశక్తులను తొలగించి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో తరతరాలుగా వస్తున్న ఈ బోనాల సంప్రదాయం రోజు రోజుకు



మరింత వైభవోపేతంగా మారుతోందని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా బోనాల సంబరాలు

చొప్పదండి, జూలై 19(ప్రజా జ్యోతి): చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో శనివారం ఘనంగా బోనాల సంబరాలు, బాలసభ నిర్వహించారు. ఉపాధ్యాయునిలు బోనాలు ఎత్తుకొని పిల్లలతో నృత్యం చేశారు. బాలసభను ప్రారంభించిన ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలను వివిధ సబ్జెక్టులలో తమ ప్రతిభ పాటవాలు విద్యార్థుల ముందు ప్రదర్శించడం ద్వారా వారిలో సృజనాత్మక శక్తిని పెంపొందించే అవకాశం ఉన్నదని అందుకే బాలసభలు



నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ......

మల్యాల ,జులై 19, ప్రజా జ్యోతి: పట్టణాలకు గ్రామాలే పట్టు కొమ్మలు అనే నినాదంతో గ్రామాల అభివృద్ధి కుంటూ పడకుండా ఆచితూచి అడుగులు వేసినా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నగారా మోగించనున్నది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ యువత విద్యావేత్తలు తమ తమ గ్రామాలలో జరగనున్న ఎన్నికలకు సంసిద్ధులై రాజకీయాల్లో ప్రధాన భూమిక పోషించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి. అక్షయరాస్యత లేని ప్రజలను మభ్య పెట్టేలా కొంతమంది కులం మతం పేరుతో తమ రాజకీయ క్రీడను గెలుపు వైపు మళ్లించుకుంటారు. కులాలకు మతాలకు తావు ఇవ్వకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలి. స్థానిక ఎన్నికలు అనగానే ముందుగా అందరి మదిలో మేదిలే పూర్వకాలం నుండి ప్రధాన భూమిక పోషిస్తున్న మద్యం, మాంసం ఏరాగా వేస్తూ ప్రలోభాలకు గురి చేస్తూ ఉంటారు. వృద్ధుల నుండి నడి వయస్సు వారికి ప్రలోభాలకు లోను కాకుండా యువత ముందుకెళ్లి గ్రామం లోని సమస్యలను ఏ నాయకుడిని ఎన్నుకుంటే ఆ సమస్యలు తీరి గ్రామాభివృద్ధి జరుగుతుందో వివరించే ప్రయత్నం చేయాలి. యువత జెండా మోసే కూలీల కాకుండా అవసరం పడితే ప్రశ్నించే గొంతుకలై గర్జించాలి. గ్రామాలలో ప్రధాన సమస్యలు అంటే డ్రైనేజ్ వ్యవస్థ, కులాయి నీళ్లు ( త్రాగునీరు) వీధి దీపాలు ఇవే అందరికీ గుర్తుకు వస్తుంటాయి. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను పనులను తమ గ్రామానికి ఏ విధంగా ఉపయోగపడతాయో గ్రామంలోని ప్రజలతో చర్చించి వాటిని సద్వినియోగం చేసే బాధ్యత ఆ గ్రామ నాయకులపై ఉంటుంది. దివ్యాంగులకు, వృద్ధులకు, అర్హులైన కుల వృత్తుల వారికి పెన్షన్ అందేలా చూడాలి. ప్రభుత్వ పథకాలు ఏమైనా వచ్చినప్పుడు వాటిని బట్టి గ్రామంలో అర్హులైన వారికి ఆ పథకాలు లభించేలా అనర్హులకు చిక్కకుండా చూడాలి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పై దృష్టి సారించి పిల్లలకు ఏ విధంగా అయితే విద్య అందుతుందో దృష్టి పెడుతూ వారి పాఠశాలలో మౌలిక వసతులను



మెరుగుపరచల్సి ఉంటుంది. గ్రామంలో సిరిజనల్ వ్యాధులనుండి రక్షణ పొందడానికి పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పశు వులకు వెటర్నరీ సంబంధించిన మెడిసిన్ వైద్యుల జాబితాను కలిగి ఉండాలి. గ్రామంలోని పరిసర ప్రాంతాలు చెరువులు, ఓర్రెలు, కాలువలు ,గుట్టలు, పకృతి సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలి. రైతులకు ప్రజలకు కరెంటు సమస్యలు లేకుండా చూడాలంటే విద్యుత్ శాఖ పై అవగాహన కలిగి ఉండాలి.గ్రామంలోని ప్రభుత్వ స్థలాల రక్షణ ముఖ్యమైనది. ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైనట్లయితే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు కట్టడాలకు ఉపయోగించుకోవడానికి స్థలం లభించక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. సహజ వనరులను అక్రమార్కులు తరలించకుండా గ్రామంలో కఠిన నిబంధనలను ఏర్పాటు చేసి గ్రామనికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి. దేవాలయాలు, గ్రంథాలయాము, క్రీడా ప్రాంగణం, రహదారులు, రవాణా సౌకర్యాలు, ప్రజలకు మౌలిక వసతులు, గ్రామ అభివృద్ధిలో కీలకమే. వీటన్నిటిపై అవగాహన ఉన్న యువత స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముందుండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి.

# నాయకత్వం నిలబడిన చోట వ్యతిరేకతలు ఎందుకు? విద్యా వ్యవస్థలో లోపాల అద్దం

-ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

జగిత్యాల, జులై19,ప్రజాజ్యోతి

ఈ శీర్షిక లోతుగా పరిశీలించినప్పుడు, సమాజంలోని ఓ వాస్తవికతను ఎంతో స్పష్టంగా ఆవిష్కరిస్తుంది. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు. అది ఒక ధర్మబద్ధమైన బాధ్యత. దానిని నిర్వర్తించడంలో పట్టుదల, నైతికత, నిస్వార్థత, నిర్భయత వంటి మూల్యాలు ప్రధానంగా ఉండాలి. కానీ ఇలాంటి విలువలతో పనిచేసే నాయకుడిని ఎదుర్కొనడానికి ప్రతీ వ్యవస్థలోనూ కొన్ని శక్తులు ప్రణాళికాబద్ధంగా తలెత్తుతుంటాయి. ముఖ్యంగా విద్యా వ్యవస్థ వంటి సున్నితమైన రంగంలో, నాయకత్వం పటిష్టంగా నిలబడితే, దానిపై వ్యతిరేకతలు చుట్టుముట్టడం అనివార్యమవుతోంది. దీనికి పలు కారణాలు ఉన్నాయి. అవి వ్యక్తుల స్వభావాల పరంగా ఉండొచ్చు, వ్యవస్థలో ఉన్న అవకతవకల పరంగా ఉండొచ్చు, లేదా వాస్తవిక నైతిక సంక్షోభాన్ని ప్రతిబింబించేలా ఉండొచ్చు. ఈ వ్యాసం అటువంటి ప్రతీ అంశాన్ని లోతుగా పరిశీలిస్తూ, విద్యా వ్యవస్థలో పటిష్ట నాయకత్వానికి ఎదురయ్యే వ్యతిరేకతల మూలాలపై అద్దంలా నిలుస్తుంది.
పట్టుదలతో ముందుకు సాగే నాయకుడి పాత్ర విద్యా రంగంలో ఒక మంచి నాయకుడు అనగానే ముందు గుర్తుకురావాల్సింది ం అతని లక్ష్యం. విద్యార్థులకు సమగ్ర విద్యను అందించడమే కాక, వారిలో మానవీయ, నైతిక విలువలను నాటటం. ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం, వారికి మార్గదర్శకత్వం చూపించడం, విద్యా ప్రమాణాలను కాపాడుతూ, సంస్థలో గుణాత్మక మార్పులకు ప్రేరణ కలిగించడం అతని బాధ్యత. కానీ ఈ మార్గం ఎప్పుడూ సులభమయినది కాదు. ఎందుకంటే ఈ మార్పులు కొంతమంది వ్యక్తులకు అసౌకర్యంగా, ప్రమాదంగా, లేదా తమ స్వార్థాలను దెబ్బతీయగలవిగా కనిపిస్తాయి.
అధ్యాపకులు %–% మార్పును స్వీకరించనివారు
కొంతమంది అధ్యాపకులు సంవత్సరాలుగా ఒకే విధమైన పద్ధతిలో బోధించేవారు. కొత్త తరహా



సాంకేతికతలు, విద్యా విధానాలు, నిబంధనలు అంగీకరించడానికి వాళ్ళు ఇష్టపడరాదు. క్లాసులకు గైర్హాజరు కావడం, సమయ పాలన పాటించకపోవడం, విద్యార్థులపై శ్రద్ధ లేకపోవడం వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయి. ఒక పట్టుదల గల నాయకుడు ఇందుకు వ్యతిరేకంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే, అతన్ని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని కుట్రలు చేయటం ప్రారంభమవుతుంది. కులం, వర్గం, ప్రాంతీయత, రాజకీయం అనే కోణాలను ప్రస్తావిస్తూ వాస్తవాన్ని దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తారు.
విద్యార్థులు %–% అసలైన మార్గాన్ని విడిచిపోయే ప్రమాదం
మార్పుల ప్రవర్తనలో భాగంగా, విద్యార్థులు కూడా చక్కటి విలువల బదులు, తాత్కాలిక సౌకర్యాలను కోరే ధోరణిలో ఉంటారు. ఒక నాయకుడు మొబైల్ ఫోన్ నిషేధం చేస్తే, హాస్టల్ గైడ్‌లైన్స్ ఖచ్చితంగా పాటించమంటే, లేదా ఫీజుల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలంటే, కొన్ని విద్యార్థులు దీన్ని తమ స్వేచ్ఛలపై దాడిగా భావిస్తారు. విద్యార్థి సంఘాలు, బాహ్య రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థలు, కొంతమంది ఉపాధ్యాయుల ప్రభావం వలన కూడా విద్యార్థుల పద్ధతులు మారిపోతుంటాయి. ఇలా విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను మరిచి, వ్యతిరేకతల చేతిలో ఆటబొమ్మలుగా మారిపోతుంటారు.
పాలనా లోపాలు %–% నేత ఒంటరిగా నిలబడే స్థితి
ఒక నాయకుడికి పట్టుదల ఉన్నా, అతనికి మద్దతుగా ఉండాల్సిన పాలకమండలి, అధికారి వ్యవస్థ, లేదా ప్రభుత్వ స్థాయి నుంచి సరైన తోడ్పాటు లేకపోతే, అతను ఒంటరిగా మిగిలిపోతాడు. ఇది వ్యతిరేకులకు ఒక స్వర్ణావకాశంగా మారుతుంది. నాయకుడిపై వదంతులు, అనుమానాలు, అపప్రధలు వ్యాపింపజేస్తూ, నిజాయితీని తుడిచిపెట్టే ప్రయత్నాలు చేస్తారు. బాధ్యతాయుతమైన తల్లిదండ్రులు, విద్యావేత్తలు దీనిపై స్పందించకపోతే, అబద్ధాలే వాస్తవంగా మారే ప్రమాదం ఉంటుంది.
విద్యా వ్యవస్థలో విలువల తుడిచిపెట్టే కుట్రలు విద్యా సంస్థల్లో అవినీతి కలుగకూడదు అనే దృఢమైన నమ్మకంతో పనిచేసే నాయకుడికి వ్యతిరేకంగా, ఆ అవినీతిలో లాభాలు పొందే వారు కలిసి వ్యూహాత్మకంగా ప్రచార యుద్ధాన్ని ప్రారంభిస్తారు. నిబంధనల ప్రకారం నియామకాలు చేయటం, ఫీజుల లోపల పారదర్శకత ఉండటం, అక్రమ డొనేషన్లను నిషేధించటం వంటి చర్యలు కొంతమందికి అసహ్యం కలిగిస్తాయి. ఈ అసహ్యం వ్యతిరేకతగా రూపాంతరం చెంది, నాయకుడిని నిందించేందుకు అపోహలు, కుతంత్రాలు, మీడియా లీకులు వాడుకుంటారు.
ఇది వ్యక్తిగతం కాదు %–% వ్యవస్థా స్థాయిలో పునః పరిశీలన అవసరం
ఈ పరిస్థితుల్లో ప్రశ్నించాల్సింది ం ఇది వ్యక్తిగత సమస్యా? లేదా వ్యవస్థలోని లోపాల సంకేతమా?
స్పష్టంగా చెప్పాల్సిందల్లా ం ఇది వ్యవస్థా లోపాల ప్రతిబింబం. ఒక్క నాయకుడి మీద కాకుండా, వ్యవస్థపై, సమాజపు దృష్టికోణంపై, పాలనా నిర్మాణాలపై, సామూహిక బాధ్యతపై ప్రశ్నించాల్సిన సమయం ఇది. ఏ వ్యక్తి తన ధర్మాన్ని నిర్వర్తించాలన్నా, వ్యవస్థ అతనికి తోడుగా నిలబడాలి. లేకపోతే అతనిని ఒంటరిగా విడిచిపెట్టి సమాజమే విలువల్ని కోల్పోతుంది.
విజ్ఞాన చైతన్యం కోసం సమిష్టిగా ఆత్మపరిశీలన అవసరం
ఈ క్రమంలో ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యను ఉపాధిగా కాక ధర్మంగా చూడాలి. నాయకుడు నియమాల కాపలాదారుగా కాక మార్గదర్శిగా మలచుకోవాలి. విద్యార్థులు తమ బాధ్యతను గుర్తుంచుకుని నిజమైన విద్యార్థులుగా ఎదగాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల బాగోగులకు సరైన దిశను చూపించే బాధ్యతతో వ్యవహరించాలి. పాలకులు వాస్తవాలను పరిశీలించి, మంచినే నిలబెట్టే ధైర్యాన్ని ప్రదర్శించాలి.చివరగావిద్యా వ్యవస్థలో పట్టుదల, నిబద్ధత, నైతికత కలిగిన నాయకుడు ఎదుర్కొంటున్న వ్యతిరేకతలు, సమాజంలో మనం ఎంత దూరంగా నైతిక విలువల నుంచి వెళ్లిపోతున్నామో చూపిస్తున్న అద్దంలాంటివి. నాయకత్వం నిలబడిన చోట వ్యతిరేకతలు పుడుతున్నాయంటే, అది మార్పు ప్రారంభమైన సంకేతం. సమాజం ఈ సంకేతాన్ని నచ్చకపోయినా, దాన్ని అంగీకరించి ఆత్మపరిశీలన చేయకపోతే... భవిష్యత్తు తలకిందులవుతుంది. కాబట్టి...
నాయకత్వాన్ని ప్రశ్నించకండి %–% దాన్ని అర్థం చేసుకోండి.
నాయకుడిని విమర్శించకండి %–% అతని బాధ్యతను పంచుకోండి.
విద్యా వ్యవస్థను విమర్శించకండి %–% దాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నించండి.

# నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### గత పదేళ్లలో ఒక్కా రేషన్ కార్డు కూడ ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం

కోనరావుపేట:జూలై. 19(ప్రజా జ్యోతి)

నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోనరావుపేట మండలం ధర్మారం లోని శ్రీనివాస గార్డెన్స్ లో కొనరావుపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందన్నారు.కొనరావుపేట మండలంలో 889 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 1806 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని వీటి ద్వారా దాదాపు 2696 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు.ధనికులకు పేదలకు తేడా లేకుండా ఉచిత సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు..గతంలో పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్కా రేషన్ కార్డు కూడ మంజూరు చేయలేదన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లతో అప్పుల కుప్పగా మార్చి ఆర్థికంగా విధ్వంసం చేశారని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్కా పథకాన్ని రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. అలాగే ఐదు వందల రూపాయల కు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని,ఇరవై ఐదు లక్షల రైతులకు రెండు లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ కు ఐదు వందల బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో నలభై శాతం డైట్ చార్జీలు, రెండు వందల శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. దేశంలోనీ పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభం చేసిందని అన్నారు.గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు.. గల్ఫ్ లో ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల ఎక్స్ గ్రెషియాను రాష్ట్రంలోనే కొనరావుపేట మండలంలో అమలు చేశామని పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
నిండు మనసుతో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని అన్నారు.
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,డిఎం సివిల్ సప్లై రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ మండల తాహసిల్దార్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు,లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..




# పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు అండ

చొప్పదండి, జూలై 19(ప్రజా జ్యోతి):

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిట్యాలపల్లి గ్రామంలో గ్రామ ఇంచార్జి నిజానపురం చందు, గ్రామశాఖ అధ్యక్షులు సముద్రాల మల్లేశం ఆధ్వర్యంలో శనివారం పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి ఇంటింటి ప్రచారంలో భాగంగా



గ్రామ ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిట్యాలపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ఇప్పించడంతో పాటు ప్రతీ ఎకరానికి రైతు భరోసా నిధులను విడుదల చేయించారన్నారు.ఎమ్మెల్యే సహకారంతో చిట్యాలపల్లి నుండి గుమ్లాపూర్ వరకు 4.50 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా నడుస్తున్నాయని, అలాగే చిట్యాలపల్లి నుండి ఆర్నకొండ గ్రామం వరకు బిటి రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయని త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. రాబోవు రోజుల్లో చిట్యాలపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, చిట్యాలపల్లి మాజీ సర్పంచ్ ఎన్నం మనోహర్, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ రావు, మధు, సాయి పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, కొత్తూరు శంకరయ్య, అనుమల్ల సత్యం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవి, కాసు వేణుగోపాల్ రాజు, పెరుక శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్, బండారి రాజేష్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, కొలపురి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో గళమెత్తిన విద్యార్థి లోకం

## జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలనీ, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని, ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుండి పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షతన విద్యార్థి సభ నిర్వహించారు. ఈ ర్యాలీ, సభలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ లు ముక్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి కారణంగా తెలంగాణలో విద్యా రంగం సంక్షోభంలో మునిగిపోయిందని వాపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం గడిచిపోయింది కానీ ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి మాత్రం ఒక అడుగు ముందుకు పడలేదని అన్నారు. ప్రభుత్వ పెద్దలు, మంత్రులు తమ పర్యటనలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు కానీ విద్యార్థులకు




ఇవ్వవలసిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో గత మూడేండ్ల నుండి సుమారు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ఉన్నాయని అన్నారు. నిధులు విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు, తల్లి తల్లిదండ్రులు కోరుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నది విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ వసతి గృహాలు ప్రమాదకర స్థితిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. వర్షాకాలము ప్రారంభమైతే పై పెచ్చులు ఊడి పడే ప్రమాదకర పరిస్థితుల్లో ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలనే కనీస ఆలోచన ప్రభుత్వంలో కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని విద్యార్థినులకు స్కూటీ, ల్యాప్ టాప్ వంటి విద్యా ఉపకరణాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీల గుమ్మరించి, అధికారం చేపట్టాక దుర్మగరంగా విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచారని ధ్వజమెత్తారు. మార్పు, ప్రజా పాలన అంటూ ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ విద్యా సంస్థలో గతంకంటె మెరుగైన మార్పులు ఎటువంటి మార్పులు జరిగాయో చర్చకి రావాలని సవాల్ చేశారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు మొదలుకొని పాఠశాలల వరకు సంక్షోభంలో మునిగిపోతుంటే మంత్రులు, అధికారులు చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. ఖమ్మం జిల్లా జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం ఉండి కూడా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ తీసుకురాలేక పోయారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రావడానికి ఎన్నికలలో కాంగ్రెస్ అనుకూల ప్రచారం చేసిన పార్టీలు, సంస్థలు నేడు విద్యా రంగంలో నెలకొన్న సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తక్షణమే ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి ఐక్య పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు బి.రాము, జంపన్న, రాకేష్, చరణ్, వికాస్, యాలాద్రి, జగదీష్, వీర బాబు, నర్మదా, మన్విత, ప్రవళిక, ఎస్.కె.సానియా, ఉపేందర్, వీరబబు, రోహిత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.ఖ

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోనే వ్యాధులు అరికట్టవచ్చు

### జిల్లా మలేరియా కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకటరమణ

బోనకల్, జులై 19, (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకటరమణ శనివారం ఆకస్మితంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ఆరోగ్య కేంద్రంలో నమోదైన సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర కేసుల గురించి మండల వైద్యాధికారిణి డాక్టర్ వేముల



స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న ఫీవర్ సర్వే గురించి వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రతి ఏఎన్ఎం నెలలో 25 బ్లడ్ స్మియర్లు తీయాలన్నారు, గ్రామాల్లో 02 40 సంవత్సరాల ఎస్టి జనాభా కు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయితే వారికి ప్రభుత్వం ద్వారా మందులు పంపిణీ చేయాలని సూచించారు, వర్షాకాలం ప్రారంభంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలతోపాటు ఆరోగ్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. దోమల నియంత్రణకు పాగింగ్ చేయించాలని, మురుగు కలల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోనే వ్యాధులు అరికట్టవచ్చని, ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ వెంకట్రావు యాదవ్, ఆరోగ్య పర్యవేక్షకులు దానయ్య, ఎపిడిమిక్ సెల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ యాకూబ్, అనూష, రమాదేవి, రాధాలత, అహ్మద్ బేగం, సరస్వతి, నాగరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ 100 రోజుల్లో భాగంగా వ్యాసరచన పోటీలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక 100 రోజుల లో భాగంగా, కమిషనర్ సూచనల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వ్యాస రచన



పోటీ నిర్వహించడం జరిగింది. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ 16 లో ఉన్న తెలంగాణ మైనారిటీ స్కూల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఘనవ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ నిషేధం పర్యావరణ మార్పులు వంటి అంశాలపై విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు.

# భద్రాచలం గిరిజన బాలికల కళాశాలలో విద్యార్థినులకు పురుగులు పట్టిన అన్నం

### మూడు రోజులుగా పురుగులు వస్తున్నాయని చెప్పినా పట్టించుకోని కళాశాల ప్రిన్సిపాల్

### అన్నం తినకుండా కళాశాలలో నిరసన తెలిపిన 600 మంది విద్యార్థినులు

### విచారణకు ఆదేశించిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, జూలై 19, ప్రజాజ్యోతి :

భద్రాచలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలలో గత మూడు రోజులుగా అన్నంలో ఎక్కువగా పురుగులు వస్తున్నాయి. పురుగులు పట్టిన అన్నం మాకు పెట్టద్దంటూ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని విద్యార్థినిలు వాపోయారు. హాస్టల్ అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో శనివారం ఉదయం అల్పాహారం కోసం చేసిన 80 కేజీల కిచిడిలో ఎక్కువగా పురుగులు దర్శనమివ్వడం 600 మంది విద్యార్థులు తినకుండానే కళాశాలలోని తరగతి గదులకు వెళ్లి తమ నిరసన తెలిపారు. తాము మూడు రోజులుగా ఫిర్యాదు చేస్తున్నా కళాశాల ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని విద్యార్థినులు వాపోయారు. భద్రాచలం ఐటీడీఏ ప్రధాన కేంద్రంకు దగ్గరగా ఉన్న ఈ కళాశాలలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం విస్మయానికి గురి చేస్తోంది. ఈ సంఘటన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే జరిగిందా అనేది తేలాల్సి ఉంది. గిరిజన నిరుపేద విద్యార్థినులే కాబట్టి ఏది పెట్టినా



తింటారులే అనే ధీమాతో ఉన్నారా అని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఐటీడీఏ గిరిజన సంక్షేమ అధికారి పర్యవేక్షణ ఉన్న ఈ కళాశాలలో ఇలాంటి సంఘటన ఎలా చోటు చేసుకుంటుందని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రిన్సిపాల్ మాత్రం జీసీసీ నుంచి వచ్చిన బియ్యంనె ఉపయోగిస్తుండగా పురుగులు రావడంతో ఆ బియ్యాన్ని వెనక్కి పంపినట్లు పేర్కొంటున్నారు.

విచారణకు ఆదేశించిన ఐటీడీఏ పీవో

గురుకుల కళాశాలలో చోటు చేసుకున్న పురుగులు పట్టిన కిచిడి పెట్టిన సంఘటనపై భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ విచారణకు ఆదేశించారు. పీఎంఆర్టీసీ ఆర్సీవోను విచారణ అధికారిగా నియమించారు. ఆహారంలో పురుగులు ప్రత్యక్షమైన విషయంలో ఎవరి నిర్లక్ష్యం ఉన్నా సహించేది లేదని విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మనోవికాసానికి సాంస్కృతి కార్యక్రమాల అవసరం.. ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి.

సత్తుపల్లి జూలై19(ప్రజా జ్యోతి).

విద్యార్థుల మనోవికాసానికి సాంస్కృత కార్యక్రమాలు దోహదపడతాయని, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భాగ్యలక్ష్మి అన్నారు. ప్రతి మూడవ శనివారం కళాశాలలో సాంస్కృతి




కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు పాటలు పాడుతూ, డాన్సులు వేపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోపాటు అనేక కార్యక్రమాలు చేపించడం వలన విద్యార్థులకు మనోవికాసానికి, మనోధైర్యానికి ఉపయోగపడుతుందని, నాలెడ్జి పెరుగుతుందని, వ్యక్తిత్వ వికాసం ఉంటుందని, దీనివలన ప్రతి విద్యార్థికి నైపుణ్యం బయటకు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు

ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:

ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం అరుదైన కాన్పు జరిగింది. మొదటి కాన్పులో ఆపరేషన్ అయిన గర్భిణి మహిళాకు వైద్యురాలు, సిబ్బంది నార్మల్ డెలివరీ చేశారు.




కరకగూడెం మండలం మద్దెలగూడెంకు చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లయిన ఇల్లందు మండలం సుదిమళ్లకు వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. చీమల లావణ్యను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి పండండి మగ బిడ్డకు పురుడు పోశారు. అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు, వైద్య సిబ్బంది చొరవ చూపడంతో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారని, ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయిన కూడా రెండో కాన్పు సుఖప్రసవం (నార్మల్ డెలివరీ) చేసి తమ సత్తా చాటారు. నిబద్ధతతో చొరవ తీసుకోని నార్మల్ డెలివరీకి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక, నర్సింగ్ ఆఫీసర్ అనూష ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు అభినందించారు.

# తొట్టి పంపులో ఆరోగ్య శిబిరం, లార్వా నివారణకు అవగాహన

అన్నపురెడ్డిపల్లి, జూలై 19, ప్రజాజ్యోతి:

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తొట్టి పంపు గ్రామంలో ఎర్రగుంట ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో ఎంపీడీఓ మహాలక్ష్మి సమన్వయంతో ఆరోగ్య శిబిరం మరియు డ్రై డే యాక్టివిటీస్ నిర్వహించారు. వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఇంటింటి గృహదర్శనాలు చేసి నిల్వ ఉన్న నీటిలో లార్వా పెరిగే ప్రమాదం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వాడని పాత్రలు, పగిలిన గిన్నెలు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని సూచించారు. జ్వరం లక్షణాలు ఉన్న వారి రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు




అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ జయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, ఆరోగ్య కార్యకర్త దుర్గాభవాని, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ సూపర్వైజర్ మహాలక్ష్మి, ఆశా కార్యకర్త రాములమ్మ పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఆషాఢ మాసం బోనాల సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలతో శోభాయాత్రను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ప్రముఖమైన పండుగలో బోనాలు పండుగ






విశిష్టమైందని అన్నారు. గ్రామ దేవతలను పూజిస్తూ రైతులు సామాన్య ప్రజలు అందరూ కూడా లోక కళ్యాణం కోసం బోనాలను అమ్మవారికి సమర్పించి గ్రామం సమృద్ధిగా ఉండాలని, గ్రామ సౌఖ్యము పంటలు విరివిగా పండడానికి, పెరగడానికి అమ్మవారిని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతులు సాంప్రదాయాల విలువలు విద్యార్థిని, విద్యార్థులకు తెలపడం ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఇబ్బందులు

ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గంలో రైతులు యూరియా కొరతతో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లందు మార్కెట్ యార్డులోని యూరియా కేంద్రానికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, మహిళా రైతులతో మాట్లాడి యూరియా కొరతతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నేడు రైతులు పడుతున్న ఇబ్బందిని చూస్తుంటే ఆనాడు 1975వ సంవత్సరంలో ఇందిరమ్మ పరిపాలనలో ఏర్పాటైన ఎమర్జెన్సీ పాలన గుర్తుకు వస్తుందని విమర్శించారు. కేంద్రంతో చర్చించి యూరియా తీసుకొని రావడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి ఎన్నోసార్లు వెళ్లినా కూడా కనీసం రైతులకు యూరియాను తెప్పించి అందుబాటులో ఉంచలేని పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎకరాకు కేవలం నాలుగు బస్తాల కంటే ఎక్కువ యూరియాను అందిస్తే అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రైతన్నలకు మళ్ళీ ఎరువుల కరువు తెచ్చిందని, సరఫరాతో చేతులెత్తేయడంతో పాటు యూరియా కోసం మహిళలు తెల్లవారుజామున వచ్చి కేంద్రాల వద్ద ఎదురు చూడడంతో పాటు క్యూలైన్లో చెప్పులతో కుస్తీలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ముందే ఏర్పాట్లు చేసి ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతన్నలు పడ్డ గోసకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చరమగీతం పాడారని గుర్తు చేశారు. ఎప్పటికైనా తెలంగాణ రైతుల పక్షాన నిలబడ్డ ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది గులాబీ ప్రభుత్వమేనని, కెసిఆర్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఇల్లందు ఏడిఏ లాల్ చంద్, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్



లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు శీలం రమేష్, బొమ్మర్ల వరప్రసాద్, అంతోటి అచ్చయ్య, లక్ష్మణ్ నాయక్, తాత గణేష్, నియోజకవర్గ మండలాల నాయకులు, అన్ని విభాగాల నేతలు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాణక్య హైస్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి , జులై 19(ప్రజాజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పేదే బోనాలు అని చాణక్య హైస్కూలు డైరెక్టర్ చెన్నాడి వెకట్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక గాయత్రీ టౌన్ షిప్ లో గల చాణక్య హైస్కూల్లో ఘనంగా బోనాల జాతరాను నిర్వహించారు.వేడుకల్లో బాగంగా





విద్యార్థులు తల్లీ మైసమ్మ బోనమే మా దైవమమ్మ అంటూ బోనాన్ని ఎత్తుకొని శివసత్తులు ,పోతురాజుల వేషంలో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మన సంప్రదాయ పండుగలను వాటి విశిష్టతలను తెలుసుకోవాలని ,అందరూ కలసికట్టుగా పండుగలను జరుపుకో వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చెన్నాడి వెంకట్ రెడ్డి ,తిరుపతి ప్రమోద్ రావు ,ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్ ,ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆషాడం గోరింటాకు సంబురం

బోథ్, జూలై 19 (ప్రజా జ్యోతి) బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం ఆషాడం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ పండుగ ప్రత్యేకతను గూర్చి తెలియజేస్తూ అమ్మవారికి ఈ మాసం ప్రత్యేకమని, అలాగే బోనాల పండుగ తో



పాటు ఆడపడుచులు విద్యార్థినిలు అందరూ ఒకచోట చేరి సంబరంగా సహజ సిద్ధమైన గోరింటాకు నూరి చేతి నిండ పెట్టుకొని గోరింటాకు సంబరాన్ని ఆడపడుచులు అందరూ ఒకచోట చేరి జరుపుకోవడం చాలా మంచి విషయమని పేర్కొన్నారు. ఈ గోరింటాకు ప్రకృతి నుంచి సహజంగా లభించేది పాదాలకు చేతులకు పెట్టుకుంటే వేడిని, ఫంగల్ ఇన్ఫెక్షన్ ను తగ్గించి, తలకు పెట్టుకుంటే వెంట్రుకలు బాగా పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈ పండుగ ప్రత్యేకతను వివరిస్తూ విద్యార్థులందరికీ గోరింటాకు పెట్టించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

### టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన

### ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఈవో

యాదగిరిగుట్ట,జూలై19(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో



మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ.3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉన్నామని తెలిపారు.

## 21 న ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లా బంద్ ను విజయవంతం చే యండి

### తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్

ఆదిలాబాద్ బ్యూరో జులై 19, (ప్రజా జ్యోతి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొ మురం భీం కన్జర్వేషన్ కారిడా ర్ పేరిట తీసుకువచ్చిన జిఓ నం 49 49ను. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 న జరిగే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్ ను విజయవంతం చేయలని తు డుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గోడం గణేష్ డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రజాస్వామి కవాదులకు చిరు వ్యాపారుల కు వాణిజ్య వర్తక వ్యాపారుల కు ప్రైవేట్ స్కూల్స్, కాలేజీ యాజమాన్యలు ఈ బంద్ లో పాల్గొని మద్దతు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట స మితి తుడుం దెబ్బ రాష్ట్ర వ ర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం మా వల మండలంలోని కొమరం భీం కాలనీ ఆది వాసీలతో స మావేశమైన తుడుం దెబ్బ రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ ఈ సందర్భంగా మాట్లా డుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు ఐదవ షెడ్యూల్ ప్రాంతం లోని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 1/70, పేసా, ఆదివాసి చట్టాలను, ఆదివా సీల అస్తిత్వాన్ని,ఆదివాసీల మనుగడను ఆదివాసిల హ క్కులను జీవోలను ఉల్లంఘి స్తూ ఏటు వంటి గ్రామసభ తీ ర్మానాలు లేకుండానే కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు కొమురం భీం కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జిఓ నం 49, ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21, (సోమవారం) న ఉమ్మడి అది లాబాద్ జిల్లా బంద్ కు ఆదివా సి హక్కుల పోరాట సమితి తు డుం దెబ్బ,ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చారు. ఈ బంద్ కు అన్ని వర్గాల ప్రజలు,వ్యాపార, వర్తక, చిరు వ్యాపారులు ప్రైవే ట్ స్కూల్ కాలేజీల యాజమా న్యాలు, సినిమా థియేటర్లు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు, పూర్తిస్థాయిలో బంద్ చేసి త మకు సహ కరించగలరని విజ్ఞ ప్తి అదేవిధంగా ఈ యొక్క బందులో అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు యువజన విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు




వామపక్ష పార్టీల నాయకులు ఆయా రాజకీయ పార్టీలు, ప్రజలు,మేధావులు బుద్ధి జీవులు కార్మిక కర్షక వర్గా ల ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ (తుడుం దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తో పాటు వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి, గోడం రేణుక ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్య క్షురాలు, ఉయిక ఇందిర ఆది వాసి మహిళా సంఘం జిల్లా ఉ పాధ్యక్షురాలు, ఆత్రం గణప తి డివిజన్ ఉపాధ్యక్షులు, సో యం లలితాబాయి ఆదివాసీ మహిళా సంఘం డివిజన్ అ ధ్య క్షురాలు,వేద్మ ముకుంద్ మండల అధ్యక్షులు మావల, తోడసం ప్రకాష్ ఉ పాధ్యక్షులు, కుమ్ర గోవిందరావుతదితరులు పాల్గొన్నారు.

## వయస్సు కాదు.. విధి పూర్ణతే విలయం

### – 75వ ఏట ఒక యుగం ముగుస్తుందా?

రాయపోల్ జూలై 19ప్రజా జ్యోతి: నరేంద్ర మోదీ, ఈ పేరు వినగానే ప్రజల గుండెల్లో ఒక విశ్వాసం ముడిపడుతుంది. ఆయన నాయకత్వం, వ్యక్తిత్వం, జీవితయానానికి మానవసంభవం అనిపించని శ్రమ, త్యాగం, సిద్ధాంత నిబద్ధత అన్నీ తళతళలాడుతుంటాయి. ఆయన ఓ రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఓ యుగచైతన్యంగా పరిణమించారు. చాయ్ అమ్మే తండ్రికి సహాయం చేస్తూ బాల్యంలోనే నాటిన కృషి విత్తనాలు, దేశాన్ని దిశానిర్దేశించగల మహా వృక్షంగా ఎదిగాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శిబిరాల్లో శరీరశ్రమ, చైతన్యశక్తిని అభివృద్ధి చేసుకుంటూ నిబద్ధతతో కూడిన సేవా బోధనలను తన హృదయంలో నాటుకున్నారు. ఆయన జీవిత యాత్ర ఒక పరమార్థమైన తపస్సు. మోదీని చూస్తే "తపస్సా తత్త్వబోధా" అనే వేదాంత వాక్యమే గుర్తుకు వస్తుంది. కార్యసిద్ధి కోసం కేవలం కృషి కాదు, ఆధ్యాత్మిక స్థిరత్వం కూడా అవసరమని ఆయన జీవితం చెబుతోంది. చిన్న వయస్సులోనే కుటుంబాన్ని వదిలి దేశానికి అంకితమవ్వడమంటే మామూలు తత్వం కాదు. "సర్వే ధర్మాన్ పరివజ్య మాం ఏకం శరణం వ్రజ" అన్న భగవద్గీత సూక్తిని బొద్దుగా మోసుకుంటూ, మతం గాని, కులం గాని, భయాన్ని గాని ఆశ్రయించని జీవన దార్శనికుడు మోదీ. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన రాజకీయ ప్రవేశం జరిగిన తర్వాత, దేశంలో అభివృద్ధి అంటే కేవలం శబ్దంగా కాకుండా ఫలితంగా ఎలా మారతుందో ఆయన చూపించారు. 2001లో భూకంపంతో గుజరాత్ తలకిందులైపోయినపుడు ఆయన నాయకత్వం మాత్రమే గుజరాత్ ప్రజలకు ధైర్యాన్నిచ్చింది. నాటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్ర ఎన్టీఆర్ ఒకానొక సందర్భంలో అన్నట్లు "నేను ఉన్నాను, భయపడకండి" అన్న నినాదాన్ని ప్రజలు మోదీలో చూశారు. విద్యుత్ రంగంలో 24 గంటల సరఫరా, వ్యవసాయ రాయితీలను సమర్ధంగా మేనేజ్ చేయడం, పారిశ్రామిక పార్కుల ప్రోత్సాహం వంటి అనేక రంగాల్లో మోదీ గుజరాత్‌ను అభివృద్ధి చెందిన



రాష్ట్రంగా నిలిపారు. ఈ విజయాలు, అతని పరిపాలనా నైపుణ్యం దేశ ప్రజలను ఆకర్షించాయి. కాంగ్రెస్ పాలనలో ఏర్పడిన రాజకీయ నిస్పృహను చెరిపేసి, "అబ్కీ బార్ మోదీ సర్కార్" అనే నినాదం ఒక మార్పు సంకేతంగా మారింది. 2014లో దేశ రాజకీయాల్లో ఓ గొప్ప సంధి ఘట్టం ప్రారంభమైంది. ప్రధానమంత్రి అయ్యాక మోదీ భారతదేశాన్ని మానవ వికాసాన్ని ఆధారంగా చేసుకుని అభివృద్ధి బాటలో నడిపించారు. "సబ్ కా సాథ్. సబ్ కా వికాస్. సబ్ కా విశ్వాస్" అనే మంత్రాన్ని ఆయన కేవలం పదంగా కాకుండా, పాలనా తత్వంగా మార్చారు. జన్ ధన్ యోజన ద్వారా 50 కోట్లకు పైగా ఖాతాలు ప్రారంభమయ్యాయి, లాభార్థులకు నేరుగా నగదు బదిలీ సాధ్యమయ్యింది. ఉజ్వలా యోజన ద్వారా లక్షల మంది మహిళలు గ్యాస్ కనెక్షన్లతో ప్రగతి గడించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ. 5 లక్షల ఆరోగ్య బీమా కోట్లాది పేద కుటుంబాలకు అందింది. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశంలో పారిశ్రామిక పెట్టుబడులు పెరిగాయి. డిజిటల్ ఇండియా ద్వారా గ్రామీణ, పట్టణ యువత డిజిటల్ రంగాల్లో ముందుకు సాగారు. స్వచ్ఛ భారత్ ఉద్యమం ఒక సామూహిక మార్పు సంకేతంగా మారింది. కరోనా వంటి సంక్షోభాల్లో దేశాన్ని భద్రంగా నడిపించిన నాయకుడిగా ప్రపంచ దేశాల నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ఈ అభివృద్ధి కేవలం గణాంకాల్లోనే కాదు, జాతీయ ఆత్మవిశ్వాసంలో కనిపించేది. నిన్నటి ఓదార్పు కోసం ఇతర దేశాలవైపు చూసే భారత్, నేటి అణువణువు తన ధైర్యాన్ని ప్రపంచానికి వినిపిస్తోంది. ఇది మోదీ నాయకత్వ ఫలితం. ఇలాంటి నాయకుడి గురించి రిటైర్మెంట్ అనే మాట వినడమే ప్రజలను కలవరపెడుతోంది. ఇటీవల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్సంఘచాలక్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు నాంది ఇచ్చాయి. "75 ఏళ్ల తరువాత పదవులపై ఆశ పెట్టుకోకూడదు. దేశానికి సేవ చేసే మార్గాలు వేరుగా కూడా ఉండొచ్చు" అని ఆయన పేర్కొనడం ప్రజల మదిలో గంభీర తాత్పర్యాన్ని కలిగించింది. రాజకీయాల్లో వయసుకు పరిమితి అవసరమా అనే ప్రశ్నలు చర్చకు వచ్చాయి. మోదీ 1950 సెప్టెంబర్ 17న జన్మించారు. అంటే 2025లో ఆయన 75వ వయస్సులోకి అడుగుపెడతారు. మోదీ రిటైర్ కావాలా? వద్దా? అన్నది కేవలం వ్యక్తిగత నిర్ణయం కాదు, అది దేశం భావించే మార్గాన్ని ప్రభావితం చేసే అంశం. కానీ మోదీలా జీవితాన్ని త్యాగంగా, సేవగా, తపస్సుగా మార్చుకున్నవారు పదవుల మీద మక్కువ చూపబోరు. ఇదే కారణంగా, ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే. అది దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదే అవుతుంది. అయితే మోదీ తర్వాత భారతదేశానికి నాయకత్వంలో లోటు తలెత్తుతుందా? కానీ భారతీయ జనతా పార్టీని పరిశీలిస్తే ఇది కేవలం ఓ రాజకీయ వేదిక కాదు. ఇది ఓ నాయకత్వ శిక్షణ సంస్థ. మోదీ వంటి నాయకుల్ని తయారు చేసే రాజకీయ పరిశ్రమ. అమిత్ షా దృఢమైన కార్యాచరణతో, ప్రణాళికాశీలితో పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించారు. యోగి ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ధీర్యమైన నాయకుడిగా ఎదుగుతున్నారు. నితిన్ గడ్కరీ అభివృద్ధి మంత్రిగా విలక్షణ గుర్తింపు పొందార. ఈ నాయకులంతా మోదీ ఆశయాలకు వారసులుగా తీర్చిదిద్దబడ్డారు. భారతీయ జనతా పార్టీ యంత్రాంగం ద్వారా, దేశం మోదీ తరవాత కూడా ధైర్యంగా నడవగలగడం ఆశాజనకమయ్యే అంశం. ఇది కేవలం వ్యక్తిపూజను అధిగమించి వ్యవస్థాపిత మార్గాన్ని అంగీకరించిన రాజకీయ సంస్కృతి. మోదీ తర్వాత నాయకుడు ఎలా ఉండాలి అనే ప్రశ్న చాలా ప్రాసంగికంగా మారుతోంది. మోదీని అనుకరించడమే కాదని, ఆయన ఆశయాల్ని అర్థం చేసుకుని, వాటిని నవయుగానికి అనుగుణంగా కొనసాగించగల నాయకత్వం అవసరం. శ్రీరాముని తత్వాన్ని కొనసాగించిన లవ%-%కుశులు, పాండవుల ధర్మాన్ని పరిక్షిత్ సారధ్యం వహించినట్లే భారతదేశానికి నూతన నాయకుడు మోదీ ఆశయాలకు పాలకవాహనంగా మారాలి. వినయం, స్పష్టత, ధైర్యం, పరస్పర సహకారం, ధర్మబద్ధత ఇవే అతని లక్షణాలు కావాలి. దేశాన్ని ఓ కుటుంబంగా భావిస్తూ. సంక్షేమం, అభివృద్ధి, గౌరవం, విశ్వాసం అనే నాలుగు మూలస్తంభాలతో ముందుకు నడిపించగల నాయకత్వం అవసరం. "ధర్మో రక్షతి రక్షితః" అని మనం నమ్మితే మోదీ తరువాత నాయకుడు ధర్మాన్ని, దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సిన బాధ్యతను మోసేవాడు కావాలి.

నరేంద్ర మోదీ వ్యక్తిగత జీవితం ఒక ఉపనిషత్తులా ఉంటుంది. వేదాంతాన్ని చదవకుండా, తపస్సు చేసుకోకుండా కూడా ఆయన జీవన గమనాన్ని చూస్తే పాఠం నేర్చుకోవచ్చు. దెబ్బతిన్న దేశ ఆత్మవిశ్వాసాన్ని మళ్లీ గట్టి చేయాలనే సంకల్పమే ఆయనకు శక్తి ఇచ్చింది. ఈ దేశ యువతకు ఉత్సాహం. మహిళలకు భరోసా. రైతులకు ఆశ. సైనికులకు గౌరవం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా ఆయన మారిపోయారు. అలాంటి మోదీకి "75 ఏళ్ళు కావడం" అంటే కేవలం కాలగమనమే కానీ, పాత్ర ముగింపు కాదు. మోదీ నాయకత్వంలో దేశం సాధించిన గణాంకాలు చూస్తే ఇది కేవలం పరిపాలన కాదు, పునరుత్థానం. భారతదేశం ప్రస్తుతం ప్రపంచ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంది. మెట్రో పొడవు 248 కి.మీ నుంచి 775 కి.మీకి పెరిగింది. జాతీయ రహదారులు 91,000 కి.మీ నుంచి 140,000 కి.మీకి చేరాయి. 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 80 కోట్ల ఉచిత రేషన్ లబ్ధిదారులు, 50 కోట్లకు పైగా ప్రజలకు ఆరోగ్య బీమా ఇవన్నీ ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పుల సూచికలు. ఈ విజయాలు మోదీ నాయకత్వాన్ని ఒక్కసారి కాదు పదే పదే నిరూపిస్తాయి.




వ్యాసకర్త
భాగన్నగారి రవీందర్ రెడ్డి
ఎం.ఏ జర్నలిజం

## హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.



## మన సంస్కృతిని కాపాడుకోవాలి

### తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్

హైదరాబాద్,జూలై19(ప్రజాజ్యోతి): మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శిటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ- ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967